# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త
సోమవారం 24, ఏప్రిల్ 2023 16 పేజీలు




16లో...

## ఆకట్టుకున్న శ్రీలక్ష్మీనరసింహా స్వామి వారి చందన అలంకరణ
-వైభవోపేతంగా అహోబిలమఠం అక్షయ తృతీయ ఉత్సవం

# గూడెం పైనే.. గురి

కొత్తముఖాలతో నాయకుల గుండెల్లో గుబులు
జనరల్ స్థానంపై నాయకుల కన్ను
అనుచరులతో రంగంలోకి దిగిన మాజీలు
బలహీనంగా మారిన బీఆర్ఎస్
హస్తం పార్టీకి శాపంలా మారిన వర్గపోరు
రసవత్తరంగా మారుతున్న 'గూడెం' రాజకీయాలు


## సిట్టింగ్ పదిలమేనా..




కొత్తగూడెం, ప్రభాతవార్త : జిల్లా కేంద్రమైన కొత్తగూడెం నియోజకవర్గం ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. జనరల్ సీట్ కావడంతో తాజా, మాజీల చూపు కొత్తగూడెం వైపు పడింది... సిట్టింగ్‌ను పదిలం చేసుకునేందుకు ఎమ్మెల్యే వనమా పావులు కదుపుతుంటే కొత్తముఖాల రాకతో సీనియర్ నాయకుల గుండెల్లో గుబులు మొదలైనట్లు అనిపిస్తోంది. అయితే గతంలో పదవిలో ఉన్న నాయకులు తమ అనుచరులతో రంగంలోకి దిగుతున్నారు.

వివరాలు 2 లో..


వివాదాల గడల... పంతానికి పొంగులేటిలు కొత్తగూడెం స్థానంపైనే గురి పెట్టినట్లు అవగతమవుతోంది. కూనంనేని బరిలో ఉంటారా... లేదా... జలగం బలగం సరే... కోర్టు తీర్పు వచ్చేదేనేనా... వాట్సాప్ వార్ ఆగేదేనా... నేనే పోటీ అంటున్న ఎడవల్లి... ఇలా ఎవరికి వారే తమతమ పలుకుబడిని ఉపయోగించుకొని గెలిచేందుకు పావులు కదుపుతున్నారు. అయితే స్థానిక సమస్యలను ఎవరు పట్టించుకోకుండా తమ స్వప్రయోజనాల కోసం... బరిలో తాము ఎలాగైనా నిలిచి గెలిచేందుకు ప్రయత్నిస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు అయితే అక్రమాలపై ఎవరు గళం పెంచుతారు... అంటూ చూస్తున్నారు. ఓ వైపు వైద్యశాఖ హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసావు ఎవరి అండదండలు ఉన్నాయ్ స్పష్టత లేదు... కానీ తాను మాత్రం కేసీఆర్ ఆశీర్వాదం ఉందని, ప్రజాసేవ అంటే ఒక కొత్త అర్థాన్ని నిర్వచించి సిట్టింగ్ ఎమ్మెల్యేకి తనకీ తలనొప్పిగా మారాడు.



# అకాల వర్షంతో.. ఆగం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆదివారం మధ్యాహ్నం కురిసిన వడగండ్ల వానకు రైతులు అతలాకుతలమయ్యారు. ఈదురు గాలులకు వడ్లు రాలిపోయాయి. కల్లాల్లో ఆరబోసిన మొక్కజొన్నలు తడిసి పోయాయి. వడగండ్లవానకు మామిడి కాయలు పూర్తిగా రాలిపోయి రైతులు నష్టపోయారు. గత నెలలో కురిసిన వర్షాలకు పంట నష్టం జరిగిన రైతులకు ఎలాంటి పరిహారం ప్రభుత్వ పరంగా అందక ముందే మళ్లీ వడగండ్ల వాన పడడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

గాలి దుమారానికి లేచిపోయిన పరదాలు
కల్లాలలో తడిసిన మొక్కజొన్నలు
నేల రాలిన మామిడి కాయలు
పడిపోయిన వరి
అయోమయంలో అన్నదాతలు



వివరాలు లోపలి పేజీల్లో...


16లో...

## కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలి
మాజీ పార్లమెంట్ సభ్యులు వి హన్మంత్‌రావు



## కొనసాగుతున్న వీఓఏల సమ్మె
వివరాలు లోపలి పేజీల్లో...




# 'గూడెం' పైనే గురి

(మొదటి పేజీ తరువాయి..)


ఎమ్మెల్యే వనమా (బీఆర్ఎస్)


మాజీ ఎమ్మెల్యే జలగం (బీఆర్ఎస్)


డాక్టర్ గడల శ్రీనివాసరావు


మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి


కోనేరు సత్యనారాయణ (బీజేపీ)


కేవీ రంగాకిరణ్ (బీజేపీ)


ఎడవల్లి కృష్ణ (కాంగ్రెస్)


పోట్ల నాగేశ్వరరావు (కాంగ్రెస్)


కూనంనేని సాంబశివరావు (సీపీఐ)


యెర్రా కామేష్ (బీఎస్పీ)


కనుకుంట్ల కుమార్ (టీడీపీ)

ఎమ్మెల్యే తనయుడు రాఘవ వివాదం.. వయస్సు మీద పడి ఆరోగ్య సమస్య ఉండటంతో తనకే అవకాశాలు ఉంటాయని గడల ధీమాగా ఉన్నారా అని చర్చించుకుంటున్నారు. అందుకే గడలపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, ఒకవైపు గిరిజన సంఘాలు, స్థానిక ఎమ్మెల్యే అధిష్టానంతో గూడెం గోడు వెళ్లబోసుకున్నట్లు తెలుస్తుంది...

ఎన్నికలు సమీపిస్తున్న వేళ గూడెం నియోజకవర్గంలో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. జనరల్ స్థానం కావడంతో ఎమ్మెల్యే అభ్యర్థులుగా నేనంటే నేనంటూ గూడెం సీటు కోసం పోటీ పడుతున్నారు. రాబోయే ఎన్నికలకు బలాన్ని, బలగాన్ని పెంచుకునే పనిలో పడ్డారు నాయకులు. కొందరు ఆత్మీయ సమ్మేళనాలు చేస్తుంటే మరికొందరు తేనీటి విందులు, సభలు సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇంకొందరు హెల్త్ క్యాంపులు, జాబ్‌మేళాల పేరుతో ప్రజలు, గ్రామీణ ప్రాంత యువత, నిరుద్యోగులను ఆకట్టుకుంటున్నారు. ప్రస్తుతం కొత్తగూడెం నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న వనమా వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావ్, గడల శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నుంచి పోట్ల నాగేశ్వరరావు, ఎడవల్లి కృష్ణ పోటీ పడుతుండగా సీపీఐ నుంచి కూనంనేని సాంబశివరావు, బీజేపీ నుంచి కోనేరు సత్యనారాయణ, రంగా కిరణ్, టీడీపీ నుంచి కనుకుంట్ల కుమార్, బీఎస్పీ నుంచి యెర్రా కామేష్‌లు కొత్తగూడెం నియోజకవర్గం బరిలో నిలిచేందుకు సమాయత్తం అవుతున్నారు. అదే విధంగా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికార పార్టీని ఎండగడుతూ ఏ గూటికి చేరుతారో, ఏ పార్టీ నుంచి పోటీ చేస్తారో, ముందుగానే తెలిసిన విధంగా బీజేపీ నుంచి పోటీ చేసే అవకాశాలు ఉన్నట్లు ప్రజలు భావిస్తున్నారు.

**– బలహీనంగా మారిన బీఆర్ఎస్..**

రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గంలో బలహీనంగా మారిందనే వార్తలు దావానలంలా వ్యాపిస్తున్నాయి. ఒకే స్థానంపై పదుల సంఖ్యలో పోటీ పెరగడంతో అసలు కొత్తగూడెం సీటు దక్కించుకునే దెవరో అంటూ వేచి చూస్తున్నారు. ఎవరికి వారు తమతమ అనుచరులతో కలిసి ఇప్పటికే పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను ఆకట్టుకునే పనిలో పడ్డారు. కొత్తగూడెం సిట్టింగ్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తన పదవిని పదిలం చేసుకునేందుకు వినూత్న రీతిలో కష్టపడుతున్నారు. ఎందుకంటే గతంలో జరిగిన ఎన్నికల్లో తనకు ఈ ఒక్కసారి పోటీ చేసే అవకాశం ఉందని, ప్రజలు చివరి సారి తనను గెలిపించాలంటూ సానుభూతిని సంపాదించుకొని కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందిన వనమా వెంకటేశ్వరరావు బాధ్యతలు చేపట్టిన తర్వాత పార్టీ ఫిరాయించారు. అధికార పార్టీ గూటికి చేరిపోయారు. అంతటితో ఆగకుండా ఈ సారి కూడా తానే పోటీ చేస్తానని, తనకే ఓటు వేయాలంటూ ప్రజలను ఇప్పటికే కలుసుకొని అభ్యర్థిస్తున్నారు. కొత్తవారు ఎంత వచ్చినా తన సీటు పదిలం అంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. అందులో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటు చేస్తూ కార్యకర్తలు, నాయకులకు దిశా నిర్దేశం చేస్తున్నారు. అయితే బీఆర్ఎస్ పార్టీలో వర్గపోరు ఎక్కువైంది. మాజీ ఎమ్మెల్యే జలగం వర్గం ఒక వైపు ఉండగా ఇప్పుడు తాజాగా హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు తెరపైకి వచ్చారు. తాను కూడా సీఎం కేసీఆర్ ఆశీస్సులతో పోటీ చేస్తానంటూ చెప్పకనే చెప్తున్నారు. ఇటీవల సుజాతనగర్ మండల కేంద్రంలో జరిగిన జీఎస్ఆర్ ట్రస్టు హెల్త్ క్యాంపులో ఆయన తన ప్రసంగంలో కొత్తగూడెం నియోజక వర్గ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, కొత్తవారికి అవకాశం ఇవ్వాలని, ప్రజా సేవకు తన జీవితం అంకితం అని, తనకు అవకాశం ఇవ్వాలంటూ చెప్పిన తీరునుబట్టి తాను కూడా బీఆర్ఎస్ నుంచే పోటీ పడే అవకాశాలు లేకపోలేదు. అయితే ఇన్ని సంవత్సరాలు కంటికి కూడా కనపడని హెల్త్ డైరెక్టర్ కరోనా తర్వాత కొత్తగూడెం నియోజకవర్గం పైన ఎనలేని ప్రేమను కురిపిస్తున్నారు. తాను పుట్టిన నియోజకవర్గం, తన గడ్డ... ఈ కొత్తగూడెం అడ్డా అంటూ చెప్తూ ఎలాగైనా సీటు సంపాదించుకోవాలంటూ పావులు కదుపుతున్నట్లు పలువురు చెప్పుకుంటున్నారు. అయితే గతంలో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసి గెలుపొందిన జలగం వెంకటరావు, 2018 ఎన్నికల్లో ఓటమి చవిచూశారు. అప్పటి నుంచి ఏ పార్టీకి వెళ్లకుండా బీఆర్ఎస్ పిలుపు కోసం నిరీక్షిస్తున్నారు. అయితే బీఆర్ఎస్‌లోని కొంతమంది నాయకులతో నియోజకవర్గంలో ఏం జరుగుతోంది, నియోజకవర్గ స్థితిగతులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ తాను ఈ సారి ఎలాగైనా పోటీ చేయాలని భీష్మించుకొని కూర్చున్నట్లు తెలుస్తోంది. అదే విధంగా బీఆర్ఎస్‌లో ఉన్న మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తనకు పార్టీలో సముచిత గౌరవం ఇవ్వడం లేదంటూ బయటికి వచ్చేయడంతో ఆయన అనుచరులు బీఆర్ఎస్‌ను వీడిపోయారు. దీనివల్ల కూడా జిల్లాలో కొంత మేరకు బీఆర్ఎస్ తన ఓటు బ్యాంకును కోల్పోయిందని చెప్పవచ్చు. ఇలా అధికార పార్టీ నుంచే ముగ్గురు అభ్యర్థులు పోటీ చేయడానికి సిద్ధపడితే ఓటుబ్యాంకులో చీలికలు మొదలవుతాయని, అధికార పార్టీలో ఇలా ఉంటే ఒకే ఒరలో మూడు కత్తులు ఎలా ఉంటాయోనంటూ ప్రజలు బాహాటంగానే చెప్పుకుంటున్నారు.

**– సై అంటున్న నాయకులు... సిట్టింగ్ ధీమాతో వనమా....**

సీటు నాదే అంటున్నా గడలా.. కోర్టు తీర్పుతో మళ్లీ సిట్టింగ్ ఎమ్మెల్యే అని జలగం అభిమానులు వాట్సాప్‌లో వార్ నడుస్తుంది. ఈ మధ్య కేసీఆర్‌ని కలిస్తే సిట్టింగ్ నీ స్థానం పదిలమే అని హామీ ఇచ్చినట్లు వనమా ధీమా వ్యక్తం చేస్తున్నారు. అదే నిజమైతే తన పరిధిలో ఒక ప్రభుత్వ ఉద్యోగి అయిన గడలని అడ్డుకట్ట ఎందుకు వేయడం లేదని ఆలోచిస్తున్నారన్నారు. సిట్టింగ్ ధీమాతో ఉన్న వనమా వెంకటేశ్వరరావు గట్టి ఎదురుదెబ్బ తగిలే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు కొత్తగూడెం స్థానం నుంచి కనీసం పది మంది వరకు నాయకులు పోటీ పడుతుండటంతో ఎవరికీ మెజార్టీ స్థానం రాదని, కేవలం పదులు, వందల ఓట్ల తేడాతోనే ఎవరో ఒకరి విజయం తథ్యమంటూ చెప్తున్నారు. అయితే ఎమ్మెల్యే వనమా చేసిందేమీ లేదని, ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తూ ప్రజలను మభ్య పెడుతున్నారంటూ ప్రతిపక్షాలు వనమా తీరును ఎండగట్టడంతో ప్రజలు కూడా కొంత ఆలోచనలో పడ్డట్లు తెలుస్తోంది. మనకు ఏ నాయకుడు ముఖ్యం... ఎవరిని గెలిపించుకోవాలనే క్లారిటీలో ఇప్పటికే నియోజకవర్గ ఓటర్లు వచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఈ సారి కొత్త నాయకత్వానికే పట్టం కడతారని అనిపిస్తోంది. ఎందుకంటే బరిలో నిలిచేందుకు పోటీ పడుతున్న వారంతా ఆ స్థానానికి సమర్థులే అనిపిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు వెల్లడిస్తున్నారు. బీఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యేతో వనమా వెంకటేశ్వరరావుతో పాటు మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు, హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు పోటీ చేసేందుకు ప్రయత్నిస్తుండగా బీజేపీ నుంచి కోనేరు సత్యనారాయణ, రంగాకిరణ్‌ల పేర్లు వినిపిస్తున్నాయి. అయితే మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కమలం పార్టీలో చేరనున్నట్లు... తనకు సీటు తప్పకుండా వస్తుందని ధీమాతో పొంగులేటి ఉన్నట్లు తెలుస్తోంది. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ నుంచి ఎడవల్లి కృష్ణ, పోట్ల నాగేశ్వరరావు పోటీ పడేందుకు సిద్ధమవుతున్నారు. టీడీపీ నుంచి కనుకుంట్ల కుమార్, బీఎస్పీ నుంచి యెర్రా కామేష్, సీపీఐ నుంచి కూనంనేని సాంబశివరావులు కూడా పోటీ పడేందుకు సిద్ధమవుతున్నారు.

**– కాంగ్రెస్‌కు శాపంగా మారిన వర్గపోరు...**

గతంలో కాంగ్రెస్ నుంచి సీటు ఆశించి చివరగా సీపీఎం తరపున పోటీ చేసి కేవలం ఐదు వేల ఓట్లతో సరిపెట్టుకొని రేణుకా చౌదరి అండదండల్లో పోటీలో ఉంటానని ఎడవల్లి ప్రకటన చేస్తుంటే రేవంత్‌రెడ్డి, భట్టి ఆశీర్వాదంతో నాకే టిక్కెట్ వస్తుందని పోట్ల నాగేశ్వరరావు నియోజకవర్గం పర్యటన చేస్తున్నారు. పార్టీని నమ్ముకొని, పార్టీ మరుగున పడే స్థితిలో ఉన్న సమయంలో తన భుజాలపై పార్టీని మోసం... కాంగ్రెస్ నుంచి గెలిసి ఎమ్మెల్యే అయిన తర్వాత హస్తం పార్టీకి హ్యాండ్ ఇచ్చిన వనమా వెంకటేశ్వరరావు బీఆర్ఎస్‌లో చేరడంతో పార్టీ క్యాడర్‌ను పూర్తిగా కోల్పోయినట్లు అయింది. ఆ సమయంలో తాను వెన్నుదన్నుగా ఉంటూ కార్యకర్తలకు నేనున్నా అంటూ భరోసా ఇచ్చిన ఎడవల్లి కృష్ణ ఆ సారి తానే పోటీ చేస్తానంటూ ప్రకటన చేశారు. తనకు మాత్రమే పోటీ చేసే అర్హత ఉందని, ప్రజలు అన్ని చూస్తున్నారని, తనను గెలిపిస్తారంటూ ఆయన ధీమా వ్యక్తం చేశారు. అయితే ఆయనకు పోటీగా పోట్ల నాగేశ్వరరావులు సీటు కోసం పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఇక ఎడవల్లి పరిస్థితి ఏంటి... ఎడవల్లికి న్యాయం జరుగుతుందా... పార్టీ కోసం పనిచేసిన వారికి, కష్టపడిన నాయకుడికి తగిన గుర్తింపు ఇస్తారా లేదా అంటూ ప్రజలు వేచి చూస్తున్నారు. వైకాపా నుంచి పోటీ చేయడానికి ఎడవల్లి సీటు సంపాదించుకున్న సమయంలో తన సొంత తోడల్లుడే తనను మోసం చేసి ఆ సీటును లాక్కున్నాడు... కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేద్దామని అనుకున్న సమయంలో అప్పట్లో మాజీగా ఉన్న ఇప్పటి ఎమ్మెల్యే మరలా ఆ సీటుకు అడ్డుపడ్డారు... ఇలా రెండు మూడు సార్లు అవమానాలు ఎదుర్కొన్న ఎడవల్లి కృష్ణ ఇప్పుడు తనకు సీటు రాకపోతే ఇక ఏం చేస్తారు... మూడో సారి అయినా తనకు మంచి గుర్తింపు ఇస్తారా... అంటూ ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అధినాయకత్వం కూడా పార్టీలో ముందు నుంచి కష్టపడిన వారికి స్థానం ఇవ్వాలనే యోచనలోనే ఉన్నట్లు తెలుస్తోంది. అయితే కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు శాపంగా మారుతోందని, నాయకత్వం సరిగా లేకపోవడం వల్లనే కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న కొత్తగూడెంలో పార్టీ ఓటమిని చవిచూస్తోందని పలువురు విమర్శలు చేస్తున్నారు. ఎవరికి వారే అన్నట్లుగా తలోదారి పట్టుకొని తమ అనుచరులతో వేరువేరు కార్యక్రమాలు నిర్వహిస్తూ పార్టీ పటిష్టను దెబ్బతీస్తున్నారు. అధినాయకత్వం సూచనలతో ఈసారి ఎన్నికల్లో అందరూ కలిసి కష్టపడి పార్టీని గెలిపించుకుంటారో లేదో వేచి చూడాల్సిందే మరీ. అయితే పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి రానున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీలోకి పొంగులేటి వస్తే వీరి పరిస్థితి ఏంటని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు.

**– పొంగులేటి వర్గీయుల మాటేంటి...**

ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి బీఆర్ఎస్ పార్టీని వదిలిపెట్టి బయటికి వచ్చిన తర్వాత ఆయన అనుచరులు అందరూ ఆయనకు అండగా నిలిచారు. ప్రతీ నియోజకవర్గంలో, మండల కేంద్రాల్లో క్యాంపు కార్యాలయాలను ఏర్పాటు చేస్తూ ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తూ కార్యకర్తలు, అభిమానులకు భరోసా ఇస్తున్నారు. అయితే తాను ప్రతీ నియోజకవర్గం నుంచి తన అనుచరులను ఎమ్మెల్యే స్థానానికి పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. అయితే ఆయన బీజేపీ పార్టీలోకి వెళ్లనున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే ఆయన ఎంపిక చేసిన వారికే పార్టీ సీటు ఇస్తుందా లేదా అన్న విషయం తేలాల్సి ఉంది. అయితే బీఆర్ఎస్ నుంచి బయటికి వచ్చిన పొంగులేటి సీఎం కేసీఆర్‌ను తీవ్రంగా ఎండగడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అక్రమాలను బహిర్గతం చేస్తున్నారు. తాజాగా కొత్తగూడెంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనం తర్వాత ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ నుంచి ఒక్క ఎమ్మెల్యే స్థానం కూడా గెలుచుకోకుండా తాను అడ్డుకుంటానని, దమ్ముంటే కాసుకోండి అంటూ ఆయన సవాల్ విసిరారు. తాను తలచుకుంటే ఏదైనా చేస్తానంటూ ఆయన ధీమాతో చేసిన వ్యాఖ్యలతో అధికార పార్టీ నాయకుల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది. బీఆర్ఎస్ పార్టీలో అవమానాలు, సరైనపదవులు రాని నాయకులను ఆయన వెంట పెట్టుకొని ఈసారి బరిలో నిలిచే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే కొత్తగూడెంలో పొంగులేటికి క్యాడర్ లేనట్లుగానే తెలుస్తోంది. దీనికి నిదర్శనమే ఇటీవల జరిగిన కొత్తగూడెం ఆత్మీయ సమ్మేళనంలో ఆశించిన మేర అభిమానులు, అనుచరులు రాకపోవడంతో ఈ ఆత్మీయ సమ్మేళనం కొంత నిరాశే మిగిల్చినట్లు తెలుస్తోంది. అంత పేరు, పలకుబడి ఉన్నా కానీ క్యాడర్ లేకపోవడంతో ఒకింత నిరుత్సాహం చెందుతున్నట్లు తెలుస్తోంది. ఉన్న ఇద్దరు ముగ్గురు నాయకులకు కూడా ఎవరైనా ఫోన్ చేస్తే స్పందించరు... ప్రజలకు కూడా అందుబాటులో ఉండరు... ఇలా ఉంటే ఎలా గెలుస్తారంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు.

**– కొత్తముఖాలతో నాయకుల గుండెల్లో గుబులు**

ఈ సారి కొత్తగూడెం అసెంబ్లీ స్థానానికి పోటీ చేసేందుకు కొత్తముఖాలు రావడంతో సీనియర్ నాయకుల గుండెల్లో గుబులు మొదలైందనే చెప్పాలి. కొత్తగూడెం అసెంబ్లీ స్థానం జనరల్ కావడంతో భాజపా, సీపీఐ, బీఎస్పీ, టీడీపీ పార్టీల అభ్యర్థులు బరిలోకి దిగనున్నారు. బీజేపీ నుంచి కోనేరు సత్యనారాయణ పోటీ చేస్తారని తెలుస్తుండగా, బీజేపీ ఓబీసీ సెల్ జాతీయ మీడియా కో ఆర్డినేటర్ రంగా కిరణ్ కూడా పోటీ పడే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ మేరకు ఆ పార్టీ ఓబీసీ జాతీయ మోర్చా అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు కే.లక్ష్మణ్ ఆదేశాలతో జిల్లాలోని పల్లెపల్లెకు ఓబీసీ, గడపగడపకు బీజేపీఅనే నినాదంతో కార్యక్రమాలు చేపట్టారు. రంగాకిరణ్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించిన ప్రచారానిన విస్తృతంగా నిర్వహించారు. సమర్ధవంతమైన నాయకుడికే టిక్కెట్ ఇచ్చేందుకు పార్టీలో ఆలోచిస్తున్న తరుణంలో ఈ రెండు పేర్లు బీజేపీ నుంచి తెరకెక్కినట్లు తెలుస్తోంది. అదే విధంగా సీపీఐ నుంచి మాజీ ఎమ్మెల్యే, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పోటీ పడనున్నారు. బీఆర్ఎస్ - సీపీఐ పొత్తులో భాగంగా తమకు కొత్తగూడెం స్థానాన్ని కేటాయించాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. పొత్తులో భాగంగానే కొత్తగూడెం టిక్కెట్ తనకు వస్తుందని ధీమాతో కూనంనేని ఉన్నట్లు తెలుస్తుంది. అయితే బీఎస్పీ నుంచి యెర్రా కామేష్ సీటు కన్ఫామ్ చేసుకున్నారు. ఆయనతో పాటు ఈసారి హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు కూడా పోటీ చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే సీఎం కేసీఆర్ ఆశీస్సులతో తాను ప్రజా సేవ చేస్తున్నానని, ఆయన ఏం చేప్తే అది చేస్తానని, ఆయన అడుగు జాడల్లో నడుస్తానని, ఆయన తనకు గురువు అంటూ చెప్తున్న గడల శ్రీనివాసరావు తనకు బీఆర్ఎస్ నుంచి టిక్కెట్ ఇస్తారంటూ ధీమాతో ఉన్నారు. అయితే ఒక వేళ బీఆర్ఎస్‌లో సీటు రాకపోతే తన పరిస్థితి ఏంటి... రెబల్‌గా పోటీ చేస్తారా.. లేదా ఇండిపెండెంట్ అభ్యర్థిగా నిలిచి తన సత్తా చూపిస్తారా... అంటూ ప్రజలు చెప్పుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ ఈ దఫా జరిగే సాధారణ ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు బలమైన అభ్యర్థులు బరిలో దిగుతుండటంతో రాజకీయాలు రాష్ట్ర వ్యాప్తంగా మరింత వేడెక్కుతున్నాయి...

# మట్టి ట్రాక్టర్ ఢీ- ఒకరు మృతి



దమ్మపేట రూరల్ ,ఏప్రియల్ 23 (ప్రభాతవార్త) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో ఇచ్చిన సిసిరోడ్ల నిర్మాణాలకు సైడ్ బర్మర్స్ పోయడానికిగాను అధికార పార్టీకి చెందిన ఓ



కాంట్రాక్టర్ ట్రాక్టర్లతో గ్రావెల్ తెస్తున్న సమయంలో ట్రాక్టర్ డ్రైవర్ అతి వేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌తో ద్విచక్రవాహనం పై వెళుతున్న ఓ వ్యక్తి , ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ పరస్పరం ఢీ కొట్టుకోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కాంట్రాక్టర్ వల్లనే మృతి చెందాడని ,మృతుడు పూచి నాగరాజు (30) భార్య నాగమణి తన బంధువులతో కలిసి కాంట్రాక్టర్ ఇంటి ఎదుట మృతదేహంతో నిరసనకు దిగారు.మృతునికి ఇద్దరు సంతానం, అమ్మాయి, అబ్బాయి ఉన్నారు. మరోక ప్రక్కన బాధితులకు న్యాయం చేయడానికి వచ్చిన కాంగ్రెస్ టిపిసిసి కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా నాయకులు యార్లగడ్డ భాస్కరరావుని పోలీసులు అధుపులోకి తీసుకొని స్థానిక పోలీసు స్టేషన్‌కు తరలించారు.ఈ విషయమై కొందరు పార్టీ కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించారు. దాదాపుగా గంట సేపు రోడ్డుపై వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులకు ,బాధితులకు మధ్య ఒకానొక సమయంలో తీవ్ర ఉత్కంఠ,ఆందోళన



వాతావరణం చోటుచేసుకున్న పరిస్థితి.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని మల్లారం గ్రామ శివారు నుండి గ్రావెల్ తోలకాలు ,సిసిరోడ్లకు అవసరమై పోస్తున్న క్రమంలో ఆదివారం మధ్యాహ్నం దాదాపుగా 12 గంటల సమయంలో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ట్రాక్టర్,ద్విచక్రవాహనం ఎదురెదురుగా ఢీకొట్టడంతో ద్విచక్రవాహనదారుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి తక్షణ సహాయం క్రింద కాంట్రాక్టర్ వచ్చి సమాధానం చెప్పాలని, లేని పక్షంలో ఆందోళన చేయాల్సి ఉంటుందని బాధితులు, తమగోడు వినిపించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఆందోళన కారులను చెదరగొట్టి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించే యత్నం చేశారు. బాదితులకు న్యాయం జరగాలని, లేని పక్షంలో మృతదేహాన్ని కదలనివ్వబోమని టిపిసిసి కార్యదర్శి, సిపిఐ జిల్లా నాయకులు ఇరువురు పట్టుబట్టడంతో పోలీసులకు మధ్యవర్తులకు కొంతసేపు వాగ్వివాదం జరిగింది. తదుపరి తోపులాట జరిగింది. ఎట్టకేలకు మృతదేహాన్ని ప్రైవేట్ అంబులెన్స్ ఎక్కించడంలో ఒకానొక సమయంలో పోలీసులు సఫలీకృతులయ్యారని చెప్పినప్పటికి మరలా బాదితులు అంబులెన్స్‌కు అడ్డంతిరిగి మృతదేహాన్ని బయటకు తీసుకువచ్చారు. మల్లారం సమీపంలో నుండి దమ్మపేట లోని కాంట్రాక్టర్ ఇంటి వరకు బారీ జనసందోహంతో ,తోపులాటల మధ్యన మృతదేహాన్ని కాంట్రాక్టర్ ఇంటిముందుకు తీసుకువచ్చి ఆందోళన చేశారు. చివరికి మధ్య వర్తిగా వ్యవహరించిన మరోక నాయకుడు కొంత ఆర్థికమొత్తాన్ని నష్టపరిహారంగా అందిస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం. టిపిసిసి కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు మృతుని కుటుంబానికి లక్ష రూపాయలు , తన ఇద్దరి పిల్లలకు ఒక్కొకరికి 50 వేల చొప్పున ఫిక్స్‌డ్ చేస్తానని హామీ ఇచ్చారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించడంతో కథ సుఖాంతమయ్యింది.

## నేరాలు-దారుణాలు

### గుండె పోటుతో రాలుతున్న జనం

#### - ఒకే రోజు ఇద్దరు మరణం

అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త మండలంలో ఆదివారం వేరువేరు ప్రాంతాలలో గుండెపోటుతో ఇద్దరు మృతి చెందటంతో వారి కుటుంబాలలో విషాద ఛాయలు అలముకున్నాయి. శుభకార్యాలతో ఆనందంగా ఉన్న కుటుంబాలు ఒక్కసారిగా కుప్పకూలిన తమ కుటుంబ సభ్యులను చూసి దిగ్బ్రాంతికి గురయ్యారు. మండల పరిధిలోని రాజాపురం గ్రామంలో తన అన్న ఇంటిలో శుభకార్యానికి వచ్చిన పోతిని సూరమ్మ (57) గుండె పోటుతో మృతి చెందింది. అదే విధంగా శాంతినగర్ గ్రామానికి చెందిన వలదాసి సరోజిని (56) శుభకార్యానికి వెళుతూ మార్గమధ్యంలో గుండె పోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఇటీవల కాలంలో గుండెపోటుతో మరణించే వారి సంఖ్యపెరుగుతోంది. కరోనా భయం వీడింది అనుకునే లోపే ఇలా గుండెపోటు మరణాలు ఎక్కువవుతుండటంతోప్రజలు ఆందోళన చెందుతున్నారు.



### బస్టాండ్‌లో గుర్తు తెలియని వృద్ధుడు మృతి

దమ్మపేట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త: మండల కేంద్రం దమ్మపేటలో గల ఆర్‌టిసి బస్టాండ్ ప్రాంగణంలో గుర్తు తెలియని వృద్ధుడు మృతిచెందడం జరిగింది. గత కొంతకాలంగా దమ్మపేటలో సదరు వృద్ధుడు యాచకునిగా జీవిస్తున్నాడు. ఆదివారం బస్టాండ్ ప్రాంగణంలో విగతజీవిగా ఉండటాన్ని స్థానికులు గుర్తించి పంచాయతీ, పోలీస్‌లకు సమాచారం అందించారు.



### విద్యుత్‌షాక్ తో వ్యాపారి మృతి



మధిర,ఏప్రిల్23ప్రభాతవార్త విద్యుత్‌షాక్‌కు గురై మధిర పట్టణానికి చెందిన ప్రముఖ ఫర్టిలైజర్స్ వ్యాపారి కొణతం రామచంద్రరావు(62) ఆదివారం సాయంత్రం మృతిచెందారు. పట్టణంలోని ఆర్‌వి కాంప్లెక్స్‌కు పక్కనే ఉన్న తన దుకాణంపైకి ఎక్కి స్లాబ్‌కు నీటిని పడుతున్న క్రమంలో విద్యుత్‌షాక్‌కు గురై మృత్యువాత పడినట్లు స్థానికులు తెలిపారు. ఈప్రాంతంలో విద్యుత్ఘాతానికి గురై మృతిచెందిన రెండవవ్యక్తి ఈయన కావడంతో స్థానికులు విద్యుత్‌శాఖ పై తీవ్ర విమర్శలు చేయడం కనిపించింది. నిబంధనలకు విరుద్దంగా భవననిర్మాణాలు చేపడుతున్న క్రమంలో హైటెన్షన్ విద్యుత్ తీగల నుండి పొంచిఉన్న ప్రమాదాన్ని పరిగణలోకి తీసుకోకుండా అనుమతులను మంజూరుచేయడం,దీనిని విద్యుత్‌శాఖకూడా పర్యవేక్షణ చేయకపోవడం వలన ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తంచేసారు.చూస్తుండగానే వ్యాపారి క్షణాల్లో విగతజీవిగా మారడం తో పెద్దఎత్తున ప్రజలు అక్కడికి చేరుకున్నారు.

### నేడు మంత్రి హరీష్‌రావుచే శంకుస్థాపనలు

కల్లూరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి హరీష్‌రావు, రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌లు సోమవారం నూతనం సామాజిక ఆసుపత్రి భవనం రూ. 2.30 కోట్లతో నిర్మాణానికి శంకుస్థాపన, ఎన్‌ఎస్‌పి పర్యవేక్షక ఇంజనీర్ వారి కార్యాలయ భవనం రూ. 2.9 కోట్లతో నిర్మించేందుకు శంకుస్థాపనలు చేస్తున్నట్లు సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య తెలిపారు. అనంతరం ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని ఆయన తెలిపారు.

### వృద్ధురాలు మృతి

వైరారూరల్, ఏప్రిల్23,ప్రభాతవార్త: వైరా మండలం వల్లాపురం గ్రామానికి చెందిన మతిస్థిమితం లేని వృద్ధురాలు గొర్రెముచ్చు శేషమ్మ(80) గొల్లపూడి గ్రామ సమీపంలోని వంట పొలాల్లో మృతి చెందింది. గొల్లపూడి గ్రామానికి చెందిన రైతులు మృతి చెందిన విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో వారు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని తీసుకొని వెళ్లారు. వడదెబ్బతో శేషమ్మ మరణించి ఉంటుందని పలువురు తెలిపారు.



### కామేపల్లిలో వడగండ్ల వాన



కామేపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త: కామేపల్లి మండలంలో ఆదివారం సాయంత్రం వడగండ్ల వాన కురిసింది.మధ్యాహ్నం వరకు భగభగలాడిన భానుడు సాయంత్రం ఒకసారిగా చల్లబడటంతో మేఘావృత్తమై ఆకాశం నుంచి వడగండ్ల వాన కురిసింది.ఉరుములు,మెరుపులతో మండు వేసవిలో వర్షం కురిసింది.ఈదురుగాలులకు బీభత్సం సృష్టించాయి.పేదల పూరిళ్ల పైకప్పులు,రేకులు లేచిపోయాయి.చెట్లు విరిగి రహదారులపై పడ్డాయి.వర్షం రాకతో వాతావరణం చల్లబడింది.దీంతో వేసవి తాపం నుంచి ప్రజలకు ఉపశమనం లభించింది.విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గింది.వర్షం కురుస్తున్న సమయంలో పడిన వడగండ్లను ఆసక్తిగా ప్రజలు తిలకించారు.రైతులు రబీలో సాగుచేసిన వరిపైరు ఈదురుగాలులకు నేలవాలింది.మిర్చి,మామిడి తదితర పంటలకు నష్టం వాటిల్లింది.కరెంట్ స్తంభాలు విరిగిపడ్డాయి.విద్యుత్ తీగలు కూడా తెగిపడటంతో కొత్తలింగాల ట్రాన్స్‌కో ఏఈ ఎన్.శ్రీనివాసులు,సిబ్బంది యుద్ధప్రాతిపదికన పనులు నిర్వహించినిలిచిపోయిన విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. కామేపల్లి,ఊట్కూర్,ముచ్చర్ల,జాస్తిపల్లి,ఆర్‌కెపురం,జోగ్గూడెం తదితర గ్రామాల్లో వడగండ్ల వాన కురిసింది.

### హరిద్వార్‌లో రామనామ సప్తాహం



కామేపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త: గంగా పుష్కరాలు సందర్భంగా కామేపల్లి గ్రామానికి చెందిన అవధూతేంద్ర భక్త మండలి ఆధ్వర్యంలో హరిద్వార్‌లో ఈనెల23 నుండి 30వ,తేదీ వరకు హరేరామ నామ సంకీర్తన సప్తాహం నిర్వహిస్తున్నారు.భక్త మండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ నేతృత్వంలో 60మందికి పైగా భక్తులు హరిద్వార్‌కు చేరుకున్నారు.పుష్కరాలలో పాల్గొని



అనంతరం హరిద్వార్‌లో ఏడు రోజులపాటు హరేరామ నామ సంకీర్తన సప్తాహం నిర్వహించుటకు సంకల్పించారు.ఈ మేరకు భక్తులు అందరూ హరిద్వార్ చేరుకొని సంకీర్తన సప్తాహాను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక వేత్త కడవెండి వేణుగోపాల్, కేన గాని నాగయ్య, బండి



శ్రీనివాస్,భాగ్యమ్మ,ఎం.నాగేష్‌తో పాటు సుమారు 60 మంది భక్తులు పాల్గొన్నారు.




## అగ్ని బాధిత కుటుంబానికి రోటరీ క్లబ్ వితరణ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఇటీవల అగ్నిప్రమాదం సంబవించి సర్వం కోల్పోయిన నడికుడి గ్రామపంచాయతీ డీ.కొత్తగూడెం గ్రామానికి చెందిన నాలుగు కుటుంబాలకు భద్రాచలం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నిత్యావసర సరుకులు, కొంత నగదును అందించారు. డీ.కొత్తగూడెం గ్రామానికి చెందిన కారం ఎర్రయ్య, కారం మంగరాజు, వెంకటేష్, లక్ష్మీపతిలకు చెందిన పూరిళ్ళు ఇటీవల అగ్నిప్రమాదంలో దగ్ధమయ్యాయి. విషయం తెలుసుకున్న భద్రాచలం రోటరీ క్లబ్ ప్రతినిధులు ఎం.సుధాకర్‌రెడ్డి, అధ్యక్షుడు వీసం వసంతరావు, పలువురు సభ్యులు డీ.కొత్తగూడెం గ్రామంలో బాధిత కుటుంబాలను పరామర్శించి స్థానిక సర్పంచ్ తెల్లం రామకృష్ణ చేతులమీదుగా నిత్యావసర సరుకులకు అందించారు. సుమారు రూ.20వేల నిత్యావసర సరుకులు రూ.16వేల నగదును బాధిత కటుంబాలకు అందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ట్రెజరర్ సాగర్, పాస్ట్ ప్రెసిడెంట్ యశోద రాంబాబు, మధుసూదన్‌రావు, బీ.నర్సింహారావు, కే.రామరాజు, చలపతి, ఎస్కే పాషా, సీపీఐ నాయకులు నోముల రామిరెడ్డి, తాటిపూడి రమేష్, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పురుగుమందు సేవించి వ్యక్తి మృతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని దబ్బనూతుల గ్రామానికి చెందిన సోందె చిన్నవీరయ్య (50) పురుగు మందు సేవించి ఆదివారం మృతిచెందాడు. మృతుని కుమారుడు రామకృష్ణ దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదులోని వివరాలు ఇలా ఉన్నాయి .. మృతుడు చిన్న వీరయ్య మధ్యానికి బానిస అయ్యి ప్రతి రోజు త్రాగి ఇంటికి వచ్చేవాడని, ఆరోగ్యం పాడవుతుందని కుటుంబసభ్యులు మందలించినా తాగుడు మానడం లేదని ఈ క్రమంలో ఆదివారం ఉదయం 10 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో తాగిన మత్తులో పురుగుల మందు సేవించాడు. అపస్మారక స్థితిలో ఉన్న అతడిని చుట్టుపక్కల వాళ్ల గమనించి కుటుంబసభ్యులకు సమాచారం అందించగా దుమ్ముగూడెం పీహెచ్‌సీకు తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ వీరయ్య మృతిచెందినట్లు మృతుని కుమారుడు రామకృష్ణ ఫిర్యాదులో పేర్కొన్నాడు. జరిగిన సంఘటనపై దుమ్ముగూడెం ఎస్సై రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పిడుగుపాటుకు ఆరు పశువులు మృతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని గౌరవరం గ్రామానికి చెందిన పలువురు రైతులకు చెందిన ఆరు పశువులకు పిడుగుపాటుకు మృతిచెందాయి. ఆదివారం ఉదయం దుమ్ముగూడెం మండలంలో భారీ గాలి, వాన, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. దీంతో గౌరవరం పరిసర ప్రాంతాలలో పిడుగు పడగా మేత మేస్తున్న ఆరు పశువులు అక్కడికి అక్కడే మృతిచెందాయి. గౌరవరంకు చెందిన శీలం రాజేష్‌కు చెందిన మూడు ఆవులు, శీలం కన్నయ్యకు చెందిన ఒక ఆవు, సున్నం సమ్మయ్యకు చెందిన ఒక ఆవు, తాటి గంగరాజుకు చెందిన ఒక ఆవు, పిడుగుపాటుకు మృత్యువాత పడ్డాయి. ఆరు పశువులు మృత్యువాత చెందడంతో సంబందిత రైతులు లభోధిబోమంటున్నారు. ఈ పిడుగుపాటు వల్ల సుమారు రూ.4లక్షలు ఆస్తి నష్టం సంబవించినట్లు స్థానికులు భావిస్తున్నారు.

# నేడు జరిగే ఐటిడిఏ ముట్టడిని విజయవంతం చేయండి -బీజేపీ

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా ఆధ్వర్యంలో ఏప్రిల్ 24న జరిగే భద్రాచలం ఐటీడీఏ ముట్టడిని విజయవంతం చేయాలని స్థానిక భద్రాచలం భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా మండల అధ్యక్షులు, భద్రాచలం మండల కమిటీ అధ్యక్షులు ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చెరుకూరి సతీష్‌కుమార్ మాట్లాడుతూ.. 50 ఏళ్ళుగా ఎస్టీ హోదాను అనుభవిస్తున్న ఆదివాసులకు బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కుట్రపూరితంగా ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వడం నిలిపివేశారని, దీనివల్ల వేలాదిమంది ఆదివాసులు జీవితాలు అంధకారంలోకి వెళ్ళిపోతున్నాయని అన్నారు. సోమవారం జరిగే ఐటీడీఏ ముట్టడికి ఆదిలాబాద్ ఎంపీ సోయం బాబురావు వస్తున్నారని, కావున ఐటీడీఏ ముట్టడి కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు పేరం ఉపేందర్, బీజేపీ భద్రాచలం మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్‌రావు, నియోజకవర్గం గొల్ల కోటి త్రినాధరావు, జిల్లా కార్యదర్శి పిసి కేశవ, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు దేవరపల్లి వెంకటేశ్వరరావు, ఓబీసీ మండల ప్రధాన కార్యదర్శి సూరత్ సుదర్శన్, ఓబీసీ మండల ఉపాధ్యక్షులు రావినాల శివరామకృష్ణ, ఓబీసీ మండల ప్రధాన కార్యదర్శి కాసాని శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు ప్రగడ రాము, బీజేపీ మండల కమిటీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జియో బిపి పెట్రోల్ బంకును ప్రారంభించిన ప్రభుత్వ విప్ రేగా

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన జియోబీపీ పెట్రోల్ బంక్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యకులు రేగా కాంతారావు ముఖ్యఅతిధిగా హాజరై వారి చేతుల మీదుగా ప్రారంభిం చారు. తొలిత వారికి నిర్వాహకులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెట్రోల్ బంకును సేవలను వాహన దారులు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

పినపాక ప్రభాతవార్త:



మండల పరిధిలోని సీతంపేట గ్రామానికి చెందిన ఉసిల్ల ముత్తమ్మ అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విఫ్, నియోజకవర్గ శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాలతో సీతంపేట ఉపసర్పంచ్ నాగభూషణం మృతురాలి కుటుంబానికి రూ.24కేజీల బియ్యం, రూ.2వేలు నగదును అందజేశారు. బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొండేరు వెంకటేశ్వర్లు, బండారు రాజయ్య, కొండేరు కృష్ణమూర్తి, వార్డ్ మెంబర్లు గుడి కందుల మంగతాయారు, పూస నవ్య, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు గుండారపు రాంబాబు, సోషల్ మీడియా ఇంచార్జ్ సంతోష్, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారి జాతర మహోత్సవాలు

**-వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో పాల్గొగనున్న భక్తజనం**

**-జాతర వివరాలను వెల్లడించిన దేవరబాల బంటు రాజు**

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :





భద్రాచలం పట్టణ శివారులోని ఎటపాక గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారి జాతర మహోత్సవాలు ప్రారంభమైనట్లు దేవరబాల బంటు రాజు తెలియజేశారు. ఈ సందర్భంగా బంటు రాజు మాట్లాడుతూ .. ఈ నెల 24వ తేదీ నుండి 26వ తేదీ వరకు ఈ జాతర మహోత్సవాలు జరుగుతాయని, 24వ తేదీన అమ్మవారికి గంగ అభిషేకం, నూతన వస్త్ర అలంకరణ, 25వ తేదీన 120 డజన్‌ల గాజులు, 120 కేజీల పసుపు కుంకుమలతో కుంకుమాభిషేకం భక్తులకు తాంబూలం వాయినం అనంతరం అన్నదాన కార్యక్రమం జరుగునని పేర్కొన్నారు. చివరి రోజు 26వ తేదీన పోతురాజుకు అఖండ దీప పూజ కార్యక్రమం ఉంటుందని అన్నారు. ఈ జాతర నేపథ్యంలో ఎటపాక గ్రామం, భద్రాచలం పట్టణం నుండే కాకుండా ఛత్తీస్‌ఘడ్, ఒడిస్సా రాష్ట్రాల నుండి, ఉమ్మడి ఖమ్మం జిల్లా, వరంగల్ జిల్లాల నుండి అమ్మవారి జాతరకు భక్తులు రానున్నారు. కోరిన కోరికలు తీర్చే అమ్మవారి జాతర మహోత్సవాలలో పాల్గొనడం వారి పూర్వజన్మసుకృతంగా భావిస్తున్నామని పలువురు భక్తులు పేర్కొంటున్నారు. ఈ జాతర నిర్వహణకై అన్ని ఏర్పాట్లు పూర్తయ్యినట్లు బంటు ప్రభాతవార్తకు తెలియజేశారు.




# మధిర గడ్డపై ఎర్రజెండా ఎగరేద్దాం: పోతినేని

## -ప్రజాసమస్యలపై నిరంతర పోరాటాలు

*మధిర,ఏప్రిల్23ప్రభాతవార్త*

నిత్యం ప్రజాసమస్యలపై రాజీ లేని పోరాటాలు నిర్వహిస్తూ వస్తున్న తమపార్టీ రానున్న ఎన్నికల్లో మధిర నియోజకవర్గంలో పోటీ చేస్తుందని, మరోమారు ప్రజల మద్దతుతో మధిర గడ్డపై ఎర్రజెండాను ఎగురవేద్దామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. ఆదివారం మధిరలోని పార్టీ కార్యాలయంలో జరిగిన డివిజన్ సమావేశంలో ఆయనతో పాటు రాష్ట్రకమిటిసభ్యులు పొన్నంవెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి నున్నానాగేశ్వరరావు,మధిర నియోజకవర్గ ఇంఛార్జ్ పాలడుగుభాస్కర్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం కార్మికులకు



వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన కార్మికచట్టాలను తక్షణమే విరమించుకోవాలని, ప్రభుత్వసంస్థలు ప్రయివేటీకరణ కాకుండా కాపాడాలని, ప్రజాసమస్యలపై నిత్యం ప్రజల్లో ఉంటూ పోరాటాలకు సిద్దంగా పార్టీ కార్యచరణతో ముందుకువెళ్తున్నదన్నారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై మాట్లాడిన ఆయన కేంద్రం మతతత్వ రాజకీయాలకు ఊతమిస్తున్నదన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రయివేటీకరణ దిశగా తన అనుయాయులైన కార్పొరేట్‌శక్తులకు బాసటగా నిలుస్తున్నదన్నారు. దేశభద్రతకు, ప్రజాజీవనానికి, కార్మికరంగశ్రేయస్సుకు వ్యతిరేకంగా పాలనను సాగిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించేందుకు వామపక్షశక్తులు ఐక్యంగా అడుగులేయాల్సిన ఆవశ్యకత నెలకొన్నదన్నారు. ఈసందర్భంగా మధిర నియోజకవర్గానికి ఇంఛార్జ్‌గా రాష్ట్రసిఐటియు బాధ్యతలు నిర్వహిస్తున్న పాలడుగు భాస్కర్‌ను రాష్ట్రకమిటి నియమించిందని, రానున్న ఎన్నికల్లో మధిర నియోజకవర్గంలో సిపిఎం పార్టీ పోటీకి సిద్దంగా ఉందని, ఆదిశగా మరోమారు మధిర గడ్డపై ఎర్రజెండాను ఎగురవేసేందుకు పార్టీశ్రేణులు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు.పార్టీ నిర్దేశించిన బాధ్యతల మేరకు మధిర నియోజకవర్గంలో పార్టీ ద్వారా ప్రజాసమస్యలపై పోరాడుతామని పాలడుగుభాస్కర్ తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా బాధ్యులు చింతలచెర్వుకోటేశ్వరరావు, శీలంనర్సింహారావు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాలప్రభాకర్,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వడ్రానపుమధు, మండల బాధ్యులు మందాసైదులు,పడకంటిమురళి,టి.రాధాకృష్ణ, విల్సన్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాలపై అధికారులు చర్యలు చేపట్టాలి :సిపిఐ

*మధిర,ఏప్రిల్23ప్రభాతవార్త*

మధిర మున్సిపాలిటీ పరిధిలో అడ్డగోలుగా నిబంధనలకు విరుద్దంగా రోడ్లకు, విద్యుత్ లైన్లకు ఆనుకుని చేపడుతున్న నిర్మాణాలకు అనుమతులు మంజూరుచేస్తూ మున్సిపల్‌టౌన్‌ప్లానింగ్ యంత్రాంగం చేస్తున్న నిర్లక్షపు చర్యలతో విద్యుత్‌షాక్ ప్రమాదాలు జరుగుతున్నాయని సిపిఐ జిల్లా నాయకుడు బెజవాడరవిబాబు విమర్శించారు. మధిర పట్టణంలోని ఆర్‌వి కాంప్లెక్స్ ప్రాంతంలో పదిరోజుల వ్యవధిలో ఇరువురు విద్యుత్‌షాక్‌కు గురై మృత్యువాత పడడంపై తీవ్ర ఆవేదన వ్యక్తంచేసారు. నిర్మాణాల విషయంలో విద్యుత్‌శాఖ యంత్రాంగం కూడా బాధ్యతారాహిత్యంగా ఉన్నదన్న ఆయన తక్షణమే పట్టణంలో ప్రమాదాలకు తావు లేకుండా అధికారులతో కమిటిని వేసి తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్‌చేసారు.



# ఘనంగా గౌరవ్ సంఘీ జన్మదిన వేడుకలు

*కోదాడ రూరల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త*

స్థానిక వాసవి భవన్‌లో ఆదివారం వార్త పత్రిక ఈడీ గౌరవ్ సంఘీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కోదాడ ఆర్‌సి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుల్లో పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు, వాసవి క్లబ్ నాయకులు తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ పత్రికా రంగంలో రెండు దశాబ్దాలకు పైగా నిజాయితీ, నిబద్దతతో పత్రికను నడిపే ఘనత సంఘీ కుటుంబానిదేనన్నారు. అనిచ్చిత పరిస్థితుల్లోనూ పత్రికను నడిపిన ఘనత వారిదేనన్నారు. కరోనా కష్ట కాలంలో సైతం ప్రపంచక వార్తలను కరోనా కష్టాలను ప్రచురించి పంపిణీ చేసిన ఘనత వార్త పత్రికదేనన్నారు. గౌరవ్ సంఘీ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు వెంపటి మధుసూదన్, మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్యబాబు, వాసవి క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎర్ర శ్రీనివాసరావు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు, కోశాధికారి గరిణె శ్రీధర్, పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి పందిరి రాజశేఖర్, స్వర్ణభారతి ట్రస్టు అధ్యక్షుడు గాధంశెట్టి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు యాదా సుధాకర్‌రావు, వెంపటి ప్రసాద్, పబ్బ గీత, ఓరుగంటి రమ, కొండూరు మాధవి, డోగుపర్తి హైమావతి, బండారు శ్రీనివాసరావు, శంకర్‌రావు, సేకు శ్రీనివాసరావు, పైడిమర్రి సతీష్, భరత్ నవీన్, ఇమ్మడి చక్రవర్తి, వంగవీటి భరత్‌చంద్ర, తవిడిశెట్టి నాగేశ్వరరావు, రాయపూడి మధు, గన్నవరపు రాజశేఖర్, దివ్వెల రామారావు, రేడియో రవికుమార్, కోదాడ ఆర్‌సి ఇంచార్జి వంగవీటి శ్రీనివాసరావు, రిపోర్టర్లు రామకృష్ణ, రాము తదితరులు పాల్గొన్నారు.



# పండుగను తలపించేలా ప్లీనరీని విజయవంతం చేయాలి

*కోదాడ రూరల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త*

స్థానిక గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 25న టిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న ప్లీనరీని విజయవంతం చేయాలని రాజ్యసభ సభ్యులు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పార్టీ శ్రేణులు వార్డుల వారీగా డప్పు వాయిద్యాలతో మామిడి తోరణాలతో గులాబి జెండాను ఆవిష్కరించాలన్నారు. అనంతరం ప్లీనరీకి తరలిరావాలని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన 9 స ంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో జరిగిన పలు అభివృద్ది అంశాలపై ప్లీనరీలో చర్చ జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో జరిగిన స ంక్షేమ పథకాల అమలుపై పలువురు వక్తలు శ్రేణులకకు అవగాహన కల్పిస్తారన్నారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దకు ్కతుందన్నారు. అందుకే దేశవ్యాప్తంగా రాష్ట్రాల్లోని ప్రజలు టిఆర్ఎస్ వైపు చూస్తున్నారన్నారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు తమ రాష్ట్రాల్లో కూడా అమలు జరగాలని ఆకాంక్షిసు ్తన్నారన్నారు. ఈ సమావేశంలో నాయకులు సుంకర అజయ్ కుమార్, శీలం సైదులు, కవిత ారెడ్డి, సత్యబాబు, ఆంజ నేయులు, వెంకటేశ్వరరావు, బట్టు శివాజి, తుమ్మలపల్లి భాస్కర్, చందు నాగేశ్వరరావు, బెజవాడ శ్రవణ్, వేనేపల్లి వెంకటేశ్వరరావు, గింజుపల్లి రమేష్, సత్యవతి, నయీం, ముస్తఫా, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ముగిసిన వీ -సెట్

*ఎర్రుపాలెం, ప్రభాతవార్త :*

ఎర్రుపాలెం స్థానిక సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2023 -24 సంవత్సరానికి 5వ తరగతి ప్రవేశానికి గాను నిర్వహించిన 5వ తరగతి ఉమ్మడి ప్రవేశపరీక్షలు ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్బంగా కళాశాల ప్రిన్సిపల్ ఎం.పద్మావతి మాట్లాడుతూ .. నాలుగవ తరగతి చదివే విద్యార్థులకు 5వ తరగతిలో ప్రవేశానికి గాను ఈ పరీక్షను 23.04.2023 ఉదయం 11 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 1 గంటలకు ముగిసిందని, ఈ పరీక్షకు మొత్తం 384 మంది విద్యార్థులకు గాను 344 మంది విద్యార్థులు హాజరయ్యారని, కాగా 40 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని, మొత్తం 90 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని అన్నారు. వారందరికి కావాల్సిన మౌళిక ఏర్పాట్లు సమృద్ధిగా చేశామని ఆమె తెలిపారు.

## ల్యాప్‌టాప్ అందచేసిన జిఆర్‌పి పోలీసులు



*మధిర,ఏప్రిల్23ప్రభాతవార్త*

రైల్లో ప్రయాణిస్తూ ల్యాప్‌టాప్‌ను మరిచిపోయి ఖమ్మంలో దిగిపోయిన ప్రయాణీకునికి ఆవస్తువును, బ్యాగ్‌లో ఉన్న నగదును సురక్షితంగా తిరిగి మధిర జిఆర్‌పి హెచ్‌సి ఎస్.వేణుగోపాల్‌రెడ్డి,హెచ్‌జి ఎం.వెంకటేశ్వర్లు అప్పగించారు. ఎండి.యూసుఫ్ సికింద్రాబాద్‌నుండి ఖమ్మంకు ఇంటర్‌సిటి ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణించాడు. లగేజీని దించుకున్న ఈయన ల్యాప్‌టాప్ బ్యాగును మరిచిపోయాడు. విషయాన్ని ఖమ్మం జిఆర్‌పి ఎస్ఐ పి.భాస్కర్‌రావుకు తెలుపడంతో తక్షణమే మధిర స్టేషన్ సిబ్బందిని అప్రమత్తం చేసి బ్యాగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. బ్యాగ్‌లో ల్యాప్‌టాప్‌తో పాటు, సెల్‌ఫోన్,కొంత నగదు ఐడికార్డులున్నాయని హెచ్‌సి వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ మోటార్‌సైకిల్‌ర్యాలీ



*మధిరటౌన్,ఏప్రిల్23ప్రభాతవార్త*

సోమవారం ఖమ్మం పట్టణంలో టిపిసిసి ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన నిరుద్యోగర్యాలీని విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అద్దంకిరవికుమార్ ఆధ్వర్యంలో మోటార్‌సైకిల్‌ర్యాలీని నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన నియోజకవర్గ అధ్యక్షుడు తూమాటినవీన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల వ్యవహరిస్తున్న తీరును,ఉద్యోగనియామకాలలో జరుగుతున్న లీకేజీలపై విమర్శించారు. నిరుద్యోగర్యాలీలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితో పాటు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి, మాజీ కేంద్రమంత్రి రేణుకాచౌదరి, జిల్లా ఇంఛార్జ్ వేమానరేందర్‌రెడ్డితో పాటు ముఖ్యనాయకులు హాజరుకానున్నారని,ర్యాలీని,సభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్‌కమిటి అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్‌తో పాటు నాయకులు పాల్గొన్నారు.




# బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల సమావేశానికి భారీగా తరలిరండి

**- జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు**

*చుంచుపల్లి, ఏప్రిల్ 23 - ప్రభాతవార్త:* నాయకత్వంలో ఈ నెల 25వ తేదీన జరిగే బీఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ప్రతినిధుల సమావేశానికి నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు పిలుపునిచ్చారు. కార్యకర్తలకు ఆయన సూచనలు చేశారు. మంగళవారం కొత్తగూడెం క్లబ్‌లో ఎమ్మెల్యే నాయకత్వంలో ఈ సమావేశం జరగనుందని, ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారధి రెడ్డి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా ఇంచార్జి ఎమ్మెల్సీ భానుప్రసాద్, ఎమ్మెల్సీ తాతా మధు, టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బి.వెంకట్రావ్‌లు పాల్గొంటారని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ బదావత్ శాంతి, ఎంపీటీసీ కూసన వీరభద్రం, కో ఆప్షన్ మెంబర్ ఆరీఫ్‌ఖాన్, అనుదీప్, పెయింటర్ రాజేష్, బొమ్మిడి శ్రీకాంత్, కాసాని శ్రీనివాసరెడ్డి, లక్ష్మణ్ నాయక్, రాజా, శ్రీహరి, రామారావు, కుమారస్వామిలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆదివారం జరిగిన సమావేశంలో నాయకులకు,

## అప్పుల బాధతో ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**- కేసు నమోదు చేసిన పోలీసులు**



*చుంచుపల్లి, ఏప్రిల్ 23 - ప్రభాతవార్త:* అప్పుల బాధతో... తాగుడికి బానిసై అప్పులు కట్టలేక... మనస్థాపం చెంది వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి... మండలంలోని త్రీ ఇంక్లైన్ పంచాయతీలో నివాసం ఉంటున్న మేకల సారయ్య (45)కు భార్య ప్రమీల, కూతురు, కుమారుడు ఉన్నారు. కూలీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో అప్పులు అవడంతో తాగుడికి అలవాటు పడి అప్పులు కట్టలేక తీవ్ర మనస్థాపంతో త్రీ ఇంక్లైన్ పంచాయతీ ఆవరణలో ఉన్న వాటర్‌ప్లాంట్‌లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇది చూసిన పంచాయతీ సిబ్బంది సర్పంచ్‌కు తెలుపగా సర్పంచ్ వెంటనే పోలీసులకు, అతని భార్యకు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

*చుంచుపల్లి, ఏప్రిల్ 23 - ప్రభాతవార్త:*



తెలంగాణ క్రాంతి ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను గౌతంపూర్ అంబేద్కర్ విగ్రహం వద్ద దగ్ధం చేశారు. ఈటెల రాజేందర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్‌రెడ్డిని హెచ్చరించారు. ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగవు నీవని, రాజకీయ వ్యభిచారి నువ్వని, టీఆర్ఎస్ నుంచి టీడీపీలోకి, కాంగ్రెస్ నుంచి బ్లాక్ మెయిల్ చేసి పీసీసీ అధ్యక్షుడు అయినా నువ్వు తెలంగాణ ఉద్యమంలో నీ పాత్ర ఏంటి... తెలంగాణ ఉద్యమం నడుస్తున్న సమయాన కరీంనగర్‌లో నువ్వు ఉద్యమకారులను దూషిస్తూ నీ గన్‌ను ఉద్యమకారులపైకి ఎక్కుపెట్టిన విషయం తెలియదా అంటూ ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో రవి, తాతపూడి అనీల్, రాకేష్, కదలి అఖిల్, గోరంట్ల చింటూ, ఆరెల్లి కృష్ణ, వంశీ, ఆశిష్, మహేందర్, ప్రవీణ్, మల్లం అజయ్‌లు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు గురై పాడిగేదె మృతి

*పినపాక ప్రభాతవార్త:* మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తునికి రాము పాడి గేదె ఆదివారం కురిసిన అకాల వర్షానికి పిడుగుపాటుకు గురై మృతి చెందింది. రైతు ఇచ్చిన సమాచారం మేరకు మండల పశు వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ చవాన్ స్పందించి, సంఘటన స్థలానికి చేరుకొని మరణించిన పశువు తాలూకా యజమాని పూర్తివివరాలను సేకరించారు. అనంతరం చనిపోయిన పాడిగేదెకు పోస్టుమార్టం నిర్వహించారు.

## బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి

*సుజాతనగర్, ఏప్రిల్ 23 - ప్రభాతవార్త:* ఈ నెల 25వ తేదీన కొత్తగూడెం క్లబ్‌లో జరిగే బీఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు అన్నారు. ఆదివారం సుజాతనగర్‌లోని బత్తుల కేశవరావు ఇంటి వద్ద జరిగిన సమావేశంలో ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే వనమా నాయకత్వం వహిస్తుండగా, ఎంపీ, రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరవుతున్నారని, మండలం నుంచి అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. లావుడ్యా సత్యనారాయణ నాయక్, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి జయశంకర్ ఫౌండేషన్ చేయూత

**-నిత్యావసర సరుకులు, నగదు అందజేత**

*కాటారం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రానికి చెందిన జోడు మధూకర్ సెంట్రింగ్ కూలీ పనికి వెళ్లగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగలడంతో మధూకర్ కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. తన మీద ఆధారపడి జీవిస్తున్న వృద్ధ తల్లిదండ్రులకు జీవనం చాలా ఇబ్బందిగా మారిందనే విషయం తెలుసుకున్న జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి, జిల్లా ఇంచార్జ్ సంబరాతి పోచన్న ఆధ్వర్యంలో 25కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు, రూ.3వేల నగదును అందజేశారు. ఈకార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు నాగరాజు, సంపత్, రాకేష్ తదితరులు ఉన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర

*భూపాలపల్లిరూరల్, ఏప్రిల్23, ప్రభాతవార్త*

భూపాలపల్లి మండలంలోని అటవీ గ్రామాల్లో ఆదివారం ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి పలు కుటుంబాలను పరామర్శించారు. నాగారం గ్రామంలో బాపు గట్టమ్మ, మేర వెంకన్న, మడప నాగమ్మ, సుడిది పోచమ్మ, ఆజంనగర్ గ్రామంలో వైద్య వెంకటమ్మ, వంగల వెంకటలక్ష్మి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన నాగారంకు చెందిన మడప రాజు, వారి కుమార్తెను కలిసి ఆర్థిక సహాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా జడ్పీ వైస్ చైర్ పర్సన్ కళ్లేపు శోభరఘుపతిరావు, మండల పార్టీ అధ్యక్షుడు పిన్‌రెడ్డి రాజిరెడ్డి, రాంపూర్ సర్పంచ్ తాటి వెంకన్న, ఎంపిటిసి కొనగొండ వినోదసాయికుమార్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాంపల్లి శ్రీనివాస్, మండల కో ఆప్షన్ మెంబర్ ఎండి పాషా, మండల నాయకులు భూతం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## జేబీసీసీఐ శాశ్వత సభ్యులుగా జనక్‌ప్రసాద్

*కోల్‌బెల్ట్, ఏప్రిల్23, ప్రభాతవార్త*



ఐఎన్‌టియుసి సెక్రటరి జనరల్ బి జనక్ ప్రసాద్‌ను జేబీసీసీఐ శాశ్వత మెంబర్‌గా నియమిస్తూ ఆలిండియా ఐఎన్‌టియుసి అధ్యక్షుడు జీ సంజీవరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. జేబీసీసీఐ 11వ వేజ్‌బోర్డు సమావేశం 9వ ధపా చర్చలకు మొదటిసారిగా హాజరై వచ్చిన జనక్‌ప్రసాద్‌కు శాశ్వత మెంబర్‌గా అవకాశం కల్పించటం జరిగిందని సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పసునూటి రాజేందర్ తెలిపారు. ఆయనకు పదవి కేటాయించటం పట్ల రఘుపతిరెడ్డి, చెల్పూరి సదానందం, కుదుదుల శంకర్‌లు హర్షం ప్రకటించారు.

## రెండు ఆర్టీసీ బస్సులు ఢీ

**నలుగురికి గాయాలు**

*భూపాలపల్లిరూరల్, ఏప్రిల్23, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొన్న సంఘటనలో నలుగురికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే భూపాలపల్లి ఆర్టీసీ డిపోకు చెందిన టీఎస్ 03యుబి0131 నెంబర్‌గల ఆర్టీసీ బస్ భూపాలపల్లి నుండి హన్మకొండకు వెళుతుండగా ఇదే డిపోకు చెందిన ఏపీ 36 జెడ్ 0202 అనే నెంబర్ గల బస్సు హన్మకొండ నుండి భూపాలపల్లికి వస్తుండగా మార్గ మధ్యంలో లారీ అసోసియేషన్ సమీపంలో రెండు బస్సులు ఢీకొన్నాయి. ఈ క్రమంలో నలుగురు ప్రయాణికులతో గాయాలవగా అందులో ఇద్దరు మహిళలు, ఇద్దరు పురుషులు ఉన్నారు. గాయపడిన వారిని భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న అధికారులు ప్రమాద విషయంలో ఆరా తీసారు. ఇదిలా ఉండగా రోడ్డు విస్తరణ విషయంలో ఎలాంటి ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయనందున తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.



# వరి నీళ్లపాలు మామిడి నేలపాలు



## వడగండ్ల వానతో రైతుకు తీవ్ర నష్టం

**భీమదేవరపల్లి ప్రభాతవార్త ఎఫ్రిల్ 23:**

భీమదేవరపల్లి మండలం పరిధి వ్యవసాయ ఆధార ప్రాంతం దాదాపగా 500 ఎకరాల మామిడి తోటలో రైతులు సేద్యం చేస్తున్న క్రమంలో అకాల వడగండ్ల వానతో చేతికి అందిన మామిడి పంట నేలరాలి పోవడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. గల నాలుగు మామిడి తోటతో సాగుచేస్తూ ఎరువులు చల్లుతూ మామిడి తోటను కాపాడుకుంటూ అనుక్షణం కంటి రెప్పల కాపాడుకుంటున్న తరుణంలో అకాల వర్షం వడగండ్ల వానతో చేతికి వచ్చిన మామిడి పంట నేల రావడంతో దిక్కుతోచని సిత్థిలో అయోమయంలో ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. సాగు చేసిన వరి ధాన్యం చేతికి రావడంతో కల్లాల దగ్గర ఆరబోసి మద్దతు ధర కోసం ఎదురు చేస్తున్న రైతు ఆశలను అడియాశలు చేసిన వడగండ్ల వానకు రైతులు కుమిలిపోతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం రైతే రాజ్యంగా కొలుస్తున్న ఈ ప్రభుత్వాలు రైతులు ఆదుకోవాలని కోరుతున్నారు.



# గట్లు మల్లికార్జున స్వామి అలయంలో అపశృతి

## దర్శనానికి వచ్చిన భక్తులపై తేనేటీగల దాడి

**వేలేరు ప్రభాతవార్త ఎఫ్రిల్ 23:**

గట్టు మల్లన్న ఆలయానికి వచ్చిన భక్త జనాన్ని ఆలయ ప్రాంగణంలో తేనెటీగలు దాడి చేసిన దుర్ఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఆదివారం మల్లన్న ఆలయాన్ని దర్శించుకుని స్వామివారం దివ్య ఆశిస్సులు పొందడానికి వచ్చిన భక్త జనానికి చేదు అనుభవం మిగిలింది. మొక్కులు సమర్పించేందుకు వచ్చిన అభాగ్యులను తేనేటీగలు దాడి చేసి వెనక్కి పంపాయి. దైవదర్శనానికి వచ్చిన భక్తులపై ఒకే కుటుంబానికి చెందిన దాదాపు పది మందిని తేనెటీగలు కుట్టడంతో దైవ ఆగ్రహ సూచకమేనా లేదా మరి ఏదైనా గూడార్ధం దాగి ఉందని స్థానికులు విస్లేస్తున్నారు. ఆలయ చరిత్ర ప్రకారం దర్శనానికి వచ్చిని వారు అశ్రద్దతతో కల్మష హృదయం తప్పుచేసిన వారు అయితేనే తేనెటీగలు కుడుతాయని చరిత్ర చెబుతుంది. స్థానికులు అప్రమత్తమై 108కి సమాచారం అందించగా డా.శ్రీకాంత్ సలహా మేరకు మెడికల్ టెక్నిషియన్ దినేష్. ఫైలట్ దయాకర్ సహాయంతో ప్రథమ చికిత్స అనంతరం చికిత్సకోసం ఎంజిఎంకు తరలించారు.

# ప్లెక్సీ సెంటర్‌ను ప్రారంభించిన శ్రీపతి రవీందర్ గౌడ్



**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఎఫ్రిల్ 23:**

మండల కేంద్రం బస్టాండ్ సమీపంలో ప్రవీణ్ ప్లెక్స్ పెంటర్ ను సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, స్థానిక ఎంపీటీసీ కడారి రాజు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ గతంలో ఏ శుభకార్యానికైనా ప్లెక్సీలు అచ్చు వేయించాలంటే ఇబ్బందిగ ఉండేదని ప్రస్తుతం మండల కేంద్రములో ప్రవీణ్ ప్లెక్స్ అందుబాటులో ఏర్పాటు చేయడం అనందమని అన్నారు. ఈ సందర్భంగా ప్లెక్సీ సెంటర్ ను ఏర్పాటు చేసిన నవీన్‌ను రవీందర్ గౌడ్ అభినందించి ప్రముఖులకు శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గోలే మహేందర్ శేష గిరి, సోషల్ మీడియా మండల అధ్యక్షులు గుండేటి సతీష్, బిజెపి నామకులు వెంకటేష్ యాదవ్, చిరంజీవి ప్రవీణ్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఎఫ్రిల్ 23:**

మండల కేంద్రలో పోలీసుల చల్లని నీటీని ప్రజల కోసం మండల కేంద్రంలో చలివేంద్రాన్ని కాజీపేట ఏసిపి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రయాణికులకు బాటసారులకు చల్లని నీళ్ల అందుబాటులో ఉండేందుకు ప్రజలు ఉపయోగించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిపి శ్రీనివాస్‌తో పాటు సిఐ ప్రవీణ్ కుమార్ ఎస్.ఐ పరమేష్ పోలీస్ లు బక్కయ్య వెంకన్న సోమేశ్వర్ తదితర పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

# వడ్డెరలను ఎస్టిజాబితాలో చేర్చాలి

**ఖిలా వరంగల్, ఏప్రిల్23, ప్రభాతవార్త**

వడ్డెరలను ఎస్టి జాబితాలో చేర్చాలని సంఘం రాష్ట్ర అద్యక్షుడు శివరాత్రి ఐనమల్లు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై మాట్లాడుతూ.. వడ్డెరలను ఎస్టిలో చేర్చడం కోసం గత నాలుగు సంవత్సరాలుగా పోరాడుతున్న ఐనమల్లును అభినందించారు. రానున్న రోజుల్లో వడ్డెర్లను బిసి జాబితా నుండి తొలగించి ఎస్టి జాబితాలో చేర్చేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామి ఇచ్చారు. అదేవిధంగా వడ్డెరకులస్థులకు సంఘం భవనాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఎత్తరి గణేష్, ఉపాధ్యక్షుడు శ్రీశైలం, శివరాత్రి బిక్షపతి, కోశాధికారి నారాయణ, ప్రచార కార్యదర్శి చెన్నయ్య, వెంకటేష్, తిరుపతి, కరుణాకర్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు ముక్కల నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈటల దిష్టిబొమ్మ దగ్ధం



**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఎఫ్రిల్ 23:**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పైన బిజెపి నాయకులు ఈటల రాజేందర్ చేసిన ఆరోపణలు సరికావాని భహిరంగ క్షేమాపన చెప్పాలని డిమాండ్ చేస్తూ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జాతీయ ప్రదాన రహదారిపై ధర్న రాస్తారోకో నిర్వహించి ఈటెల రాజేందర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుకినే సంతాజి, గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్, సీనియర్ నాయకులు శనిగరపు వెంకటేష్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పిన్నింటి సుష్మా రెడ్డి, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మండ సుమన్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హింగే శ్రీకాంత్, మండల యూత్ నాయకులు అంబాల శ్రీకాంత్, గొడిశాల నరేష్, గొడిశాల నరేష్. గొడిశాల ప్రదీప్, సుకినే రాము, సుకినే ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

### మున్నూరు కాపు

# యువజన విభాగంలో బైక్ ర్యాలీ

## యూత్ అధ్యక్షులు కొరివి పరమేష్



**వరంగల్ ప్రభాతవార్త ఎఫ్రిల్ 23:**

మున్నూరు కాపు యువజన విభాగాన్ని తెలంగాణలోని అన్ని జిల్లాలో ఏర్పాటుచేసి బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామని మున్నూరు కాపు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ అన్నారు. హనుమకొండ మున్నూరు కాపు సంఘం కార్యవర్గ ఎన్నిక సందర్భంగా వరంగల్ నగరంలోని వివేకనంద జూనియర్ కాలేజ్ నుండి హనుమకొండ మాతా గార్డెన్ వరకు వరంగల్ జిల్లా యువజన అధ్యక్షులు కొరివి పరమేష్ చేపట్టిన విజయోత్సవ యాత్రను దేవయ్య పటేల్ జెండా ఊపి ప్రారంభించారు. ఇప్పటివరకు తెలంగాణలోని అన్ని జిల్లాలలో మున్నూరు కాపు సంఘం జిల్లా కమిటీలు ఏర్పాటు చేశామని ఇప్పుడు యువజన విభాగాన్ని బలోపేతం చేసేందుకు అన్ని జిల్లాలు పర్యటించి నూతన యువజన జిల్లా కమిటీలు ఏర్పాటు చేయనున్నామని, దీంతో మున్నూరు కాపు సంఘం బలోపేతం అవుతుందని మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్, యువజన అధ్యక్షులు కొరివి పరమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రెటరీ బండి కుమార్ స్వామి, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కటకం పెంటయ్య, మున్నూరు కాపు నాయకులు రాజనాల శ్రీహరి, హరి శంకర్, పెరుకారి శ్రీధర్, కనుకుంట్ల కుమార్, యువత తదితరులు భారీగా బైకులు కారులతో ర్యాలీగా పాల్గొన్నారు.

# నేడు మార్ట్ ప్రారంభం

**ఐనవోలు,మార్చి23,ప్రభాతవార్త**

మండల కేంద్రంలో నందనం సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎఫ్ఎస్‌సిఎస్ మార్ట్(సూపర్ మార్కెట్) నేడు ప్రారంభం కానుంది.ఈ మార్ట్‌లో నాణ్యమైన సరుకులు సరసమైన ధరకు గ్రామీణ ప్రాంత ప్రజలకు లభించనున్నాయి. కాగా రాష్ట్ర పంచాయితీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, రాష్ట్ర కో ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ రవీందర్‌రావు, చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్యే అరూరి రమేష్. ఎంపీ పసునూరి దయాకర్ చేతుల మీదుగా మార్ట్‌ను ప్రారంభించనున్నారు.

# నష్టపరిహారం చెల్లించాలి

**కురవి, ఏప్రిల్23, ప్రభాతవార్త**

అకాల వర్షంతో పంటనష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు నల్లపు సుధాకర్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలో బలపాల, తదితర గ్రామాల రైతుల మామిడి తోటలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నష్టపోయిన రైతులందరికి ఎకరానికి రూ.20వేల నష్టపరిహారం అందించాలన్నారు. వ్యవసాయశాఖ అధికారులు మండలంలో పర్యటించి బాదితుల వివరాలు నమోదు చేసుకొని వారికి పంటనష్టం అందేవిధంగా కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్‌రావు, మౌలానా, అంజయ్య, బుచ్చయ్య, నష్టపోయిన రైతులు యామిని, నర్సింహరావు, ప్రభాకర్‌రావు, వెంకటేశ్వర్‌రావు, మాదవరావు, నగేష్, వీరభద్రం, శ్రీనివాసరావు, కేశవరావు తదితరులు ఉన్నారు.

# ఉరి వేసుకొని వృద్ధుడు ఆత్మహత్య

***కాటారం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త***

మండలంలోని వీరాపూర్ గ్రామానికి చెందిన వేమునూరి సత్తిరెడ్డి(65) అనే వృద్ధుడు అనారోగ్యం కారణం చేత వీరాపూర్ గ్రామ శివారులోని కొత్తకొంట వద్ద మద్ది చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు వెల్లడించారు. మృతుడు సత్తిరెడ్డికి గతంలో హన్మకొండలోని ఆసుపత్రిలో చికిత్స చేపించినప్పటికీని నయం కాకపోవడంతో ఆదివారం ఉదయం బహిర్భుమికని ఉదయం 5గంటల ప్రాంతంలో ఇంటి నుండి వెళ్లినట్లు తెలిపారు. ఎతంకు తిరిగి రాకపోవడంతో ఉదయం 10గంటల ప్రాంతంలో వెతుకగా సుమారు 11గంటల ప్రాంతంలో గ్రామ శివారులోని కొత్తకొంట దగ్గర మద్ది చెట్టుకు నవారు పట్టె తాడుతో ఉరి వేసుకొని కనిపించినట్లు తెలిపారు. అనారోగ్యం కారణంతో జీవితంపై విరక్తి చెంది తీవ్ర మనస్థాపంతో ఉరి వేసుకొని చనిపోయినట్లు మృతుని కుమారుడు వేమునూరి సాంభశివరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం మహదేవపూర్ సామాజిక ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# రేపు జరిగే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

*పాల్వంచ, ఏప్రిల్ 23 - ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు ఈ నెల 25వ తేదీన కొత్తగూడెం క్లబ్‌లో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు నాయకత్వంలో జరిగే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఆదివారం పాత పాల్వంచలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధుల సమావేశానికి ఎమ్మెల్యేతో పాటు జిల్లాకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ ఇంచార్జిలు పాల్గొంటారని, బీఆర్ఎస్ గ్రామ, వార్డు శాఖల అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, సొసైటీ



అధ్యక్షులు, డైరెక్టర్లు, ఏఎంసీ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, దేవాలయాల చైర్మన్లు, పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యుల పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మంతపురి రాజుగౌడ్, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, బరపటి వాసుదేవరావు, పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరాంమూర్తి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

## కాలిపోయిన పంటకు నష్టపరిహారం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలి: కొత్వాల

*పాల్వంచ, ఏప్రిల్ 23 - ప్రభాతవార్త:*



పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగుంటలో ప్రమాదశాత్తు నిప్పంటుకొని దగ్ధమైన మొక్కజొన్న పంటకు ప్రభుత్వ అధికారులు సర్వే చేసి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఎర్రగుంటలో దగ్ధమైన మొక్కజొన్న పంటను ఆదివారం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆదేశాలతో తహసీల్దార్ రంగా ప్రసాద్, విద్యుత్ ఏఈ మధుబాబు, వ్యవసాయశాఖ ఏఈవో భానులతో కలిసి ఆయన పరిశీలించారు. సుమారు 50 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, సుమారు రూ.25 లక్షల నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఎమ్మెల్యే ఆదేశాలతో స్పందించిన ప్రభుత్వ అధికారులు యుద్ధ ప్రాతిపదికన నష్టం అంచనా వేసి ఉన్నతాధికారులకు, ప్రభుత్వానికి నివేదిక పంపించాలని కోరారు. ఆర్ఐ సోయం బిక్షమయ్య, లైన్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, రైతులు సాంబశివరావు, నాగభూషణం, సత్యనారాయణ, మేకా శ్రీనివాస్, రత్నాజీ, బాధిత రైతులు, బీఆర్ఎస్ నాయకులు నవభారత్ ఆనంద్, మాలోత్ కోటి, సంజయ్‌నగర్ కమలాకర్‌లు పాల్గొన్నారు.

## నిరుద్యోగ నిరసన దీక్ష వాల్‌పోస్టర్లు విడుదల

*పాల్వంచ, ఏప్రిల్ 23 - ప్రభాతవార్త:*

ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం జరిగే నిరుద్యోగ నిరసన ర్యాలీ, దీక్షకు టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి హాజరుకానున్నారని, భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు పిలుపునిచ్చారు. ఆదివారం పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో వంద కార్లతో బయల్దేరాలని నిర్ణయించారని, కార్యకర్తలు, నాయకులు అందరూ తరలి రావాలని కోరారు. నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు పబ్లిక్ సర్వీసెస్‌ను కూడా కమిషన్లకు వదిలేస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో నరసింహారావు, చాంద్‌పాషా, పెంకి శ్రీనివాసరావు, లోగాని మురళి, చెరుకుపల్లి సూర్యకిరణ్, చంద్రగిరి సత్యనారాయణలు పాల్గొన్నారు.



## టీబీ పేషెంట్లకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ

*కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 23 - ప్రభాతవార్త:*



డాక్టర్ గడల శ్రీనివాసరావు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో టీబీ పేషెంట్లకు న్యూట్రిషన్ కిట్లను ఆదివారం పంపిణీ చేశారు. ట్రస్టు వ్యవస్థాపకుడు, హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు టీబీ పేషెంట్ల జీవితాలలో సంతోషం నింపాలని, వారు సమాజంలో గౌరవంగా తిరగాలని, వారి కుటుంబాల్లో చిరునవ్వులు పూయాలని గొప్ప మనస్సుతో నియోజకవర్గంలోని 260 మంది పేషెంట్లకు వీటిని అందించారు. 30 ట్రేల ఎగ్స్, నెయ్యి, బియ్యం, పప్పును అందించారు. ఆరవ నెలకు సంబంధించిన కిట్లను శ్రీనగర్‌కాలనీలోని జనహిత ప్రాంగణంలో వీటిని అందించారు. ఈ కార్యక్రమంలో టీబీ జిల్లా ప్రోగ్రామింగ్ ఆఫీసర్ జి.శ్రీనివాసరావు, ట్రస్టు మేనేజర్ చంద్రగిరి అంజి, ట్రస్ట కో ఆర్డినేటర్ మోదుగు జోగారావు, గడల నరసింహారావు, జీవీఆర్ ప్రసాద్, గుగులోత్ ప్రభాకర్, రాజు, బోడా వినోద్, టీబీ స్టాఫ్ బల్లా రాఫ్ఫాయెల్, డి.సర్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం

*కొత్తగూడెం, ఏప్రిల్ 23 - ప్రభాతవార్త:*



సింగరేణి కొత్తగూడెం ఏరియా సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్ కార్యాలయంలో ఆదివారం ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం జరిగింది. అసిస్టెంట్ ఫోర్‌మెన్‌గా ఎంపికైన బి.పూర్ణచంద్రరావుకి, బదిలీపై హెడ్డాఫీస్‌కు వెళ్తున్న సీనియర్ అసిస్టెంట్ మాసం శ్రీనివాసరావుకు వీడ్కోలు పలికారు. సెక్యూరిటీ విభాగానికి బదిలీపై వచ్చిన మోహన్‌రెడ్డికి స్వాగతం పలికారు. పిట్ సెక్రటరీ సుద్దాల నర్సింగం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎస్ఎస్‌వో రమణారెడ్డి, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు పాల్గొని సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఇన్‌స్పెక్టర్ రామ సుబ్బారావు, రాజయ్య, జమేదార్ నారాయణమూర్తి, చంద్రశేఖర్, సెక్యూరిటీ గార్డులు హానోక్ రాజు, మైస రాజేష్, పి.విజయ్‌కుమార్, గులాం గౌస్, చంద్రమోహన్, వీరస్వామి, బి.కుమారస్వామి, అశోక్, వాసిరెడ్డి సురేష్, ధర్మరాజు, గోపి, రాజేశ్వరరావు, ప్రశాంత్, సంపత్, మల్లికార్జున్‌రావు, సుబ్బారావు, మారుతమ్మ, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.




## క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ప్రారంభించిన ఎడవల్లి

**- రన్నర్స్ టీమ్‌కు రూ.10 వేలు ప్రైజ్‌మనీ అందజేత**

*పాల్వంచ టౌన్, ఏప్రిల్ 23 - ప్రభాతవార్త:*



పాల్వంచ మండలం దంతెలబోర, గొల్లగూడెంలో ఆదివారం క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌ని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని బ్యాటింగ్ చేసి మ్యాచ్‌ను ప్రారంభించారు. క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని, శారీరకంగా శ్రమ కలుగుతుందని, దానివల్ల ఎముకలు, కండరాలపెరుగుల, మంచి రక్త ప్రసరణ, మీ వయస్సుకు తగ్గ బరువు, మెదడు, గుండె కూడా చక్కగా పనిచేస్తాయన్నారు. అనంతరం రన్నర్స్ టీమ్‌కు 10 వేల రూపాయల గిఫ్ట ప్రైజ్‌ను ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో పైడిపల్లి మనోహర్, బత్తుల వెంకటేశ్వరరావు, నాగరాజు, కిరణ్, మెంటం రాము తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపీలో వీవోఏల సమ్మెకు మద్దతు తెలిపిన రమేష్ రాథోడ్

*పాల్వంచ అర్బన్, ఏప్రిల్ 23 - ప్రభాతవార్త:*



న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని పాల్వంచ తహసీల్దార్ కార్యాలయం ఎదుట సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని చేస్తున్న ఏడవ రోజు సమ్మెకు గ్రీన్ ఎర్త్ సొసైటీ వ్యవస్థాపకుడు రమేష్ రాథోడ్ మద్దతు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 900 మంది, మండలంలో 60 మంది దాకా ఐకేపీ వీవోఏగా పనిచేస్తున్న వారికి రోజు వారి దక్కేది కేవలం రోజుకు వంద రూపాయలు మాత్రమే నని, నెలకు రూ.3600 గౌరవ వేతనం ఇస్తూ వారి శ్రమ దోపిడి చేస్తున్నారని అన్నారు. వారి తొమ్మిది న్యాయమైన కనీస వేతనం రూ.26 వేలు, ఉద్యోగ భద్రత, గ్రామ సంఘం గ్రేడింగ్‌తో పనిలేకుండా నేరుగా వ్యక్తిగత ఖాతాలో నగదు జమ చేయాలని డిమాండ్ చేశారు. అనురాధ, రమేష్, రమాదేవి, ఉమామహేశ్వరిలు పాల్గొన్నారు.

## నిరుద్యోగ నిరసన దీక్షను విజయవంతం చేయండి

*సుజాతనగర్, ఏప్రిల్ 23 - ప్రభాతవార్త:*



ఖమ్మంలో రేవంత్‌రెడ్డి నేతృత్వంలో సోమవారం జరగనున్న విద్యార్థి నిరుద్యోగ నిరసన దీక్షను విజయవంతం చేయాలని టీపీసీసీ మెంబర్ నాగా సీతా రాములు పిలుపునిచ్చారు. టీఎస్పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీ, పరీక్షల నిర్వహణలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిసూనత ఖమ్మంలో ఈ నిరసన దీక్ష జరగనుందని, సుజాతనగర్ మండలం నుంచి విద్యార్థి, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, నిరుద్యోగులు భారీగా తరలివచ్చి సంఘీభావం తెలపాలని కోరారు.




## ఆధరణ వృద్ధాశ్రమానికి రేగా విష్ణు ట్రస్ట్ ఆర్థిక సహాయం

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 23:*



మణుగూరు మండలం రామానుజవరం గ్రామంలోని ఆధరణ వృద్ధాశ్రమానికి రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమం నిర్వహకులు ఎడమల్లి మాలాకి, ట్రస్ట్ నిర్వహకులు బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనం కోసం మనం ఆర్థిక సహాయం

*పినపాక, ప్రభాతవార్త, ఏప్రిల్ 23:*



పినపాక మండలం రాయిగూడెం గ్రామానికి చెందిన రామారావు అనే వ్యక్తి కిడ్నీ వ్యాధితో బాధపడుతుండటంతో వైద్య ఖర్చుల నిమిత్తం మణుగూరుకు చెందిన జనం కోసం మనం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గూడూరు కృష్ణారెడ్డి రూ.10వేలు, భద్రాచలం పట్టణానికి చెందిన దుర్గా స్వీట్స్ అధినేత బిర్రు సుధాకర్, సరిత దంపతుల ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు సాయిరాం, నరేష్‌కుమార్, గుంటక శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాతావరణ మార్పులతో కలతచెందుతున్న అన్నదాతలు

*అశ్వాపురం,ఏప్రిల్23,ప్రభాతవార్త.*



ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయంలో ప్రకృతి వైపరీత్యాలకు, అకాల వర్షాలకు అన్నదాతలు కలత చెందుతున్నారు. మండలంలో అతిపెద్ద సాగు నీటివనరైన కాకతీయుల కాలంనాటి తుమ్మలచెరువు ఆయకట్టుకింద కుందారం,కట్టుకాలువ కింద రెండువేల ఎకరాలలో జనవరి మాసంలో అన్నదాతలు యాసంగి నాట్లువేశారు. ముందువేసిన నాట్లు కొన్ని వరికోతలు కాగా,కొన్ని కోతకు సిద్ధంగా, మరికొన్ని 15రోజుల తర్వాత కోతకువచ్చే దశలో వున్నాయి.ఆదివారం ఉదయం ఉరుములు, మెరువులతో గాలిదుమ్ముతోపాటు వర్షం పడటంతో అన్నదాతలు దిగాలు చెందుతున్నారు.కోతకు వచ్చిన వరిపైరు కొన్నిచోట్ల నేలమట్టమయింది. కల్లాలలో ఆరబెట్టిన ధాన్యాన్ని జాగ్రత్త చేసేందుకు రైతులు నానా తంటాలు పడుతున్నారు.వాతావరణశాఖ మరో రెండురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశంవుందని తెలియజేయడంతో పంట చేతికి దక్కుతుందో లేదోనని దిగులుతో అన్నదాతలు కలత చెందుతున్నారు.

# అకాల వర్షంతో రైతు కన్నీళ్లు

**-గాలివాన భీభత్సంతో నేలకొరిగిన వృక్షాలు, ధ్వంసమైన ఇళ్లు**

**-నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి**

**-పగిడేరు సర్పంచ్ తాటి సావిత్రి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 23:*

మండలంలో శనివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి ధాన్యం కేంద్రాల్లో, కల్లాల్లో ధాన్యం తడిసింది. ఫలితంగా రైతులకు ఈ వర్షం కన్నీరే మిగిల్చింది. మండలంలో గాలి వాన బీభత్సానికి వృక్షాలు నేలకొరిగాయి. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం కురవడంతో విద్యుత్ స్తంబాలు విరగడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఈ గాలి వానకు చేతికి వచ్చిన పంట నేలకొరిగింది. మండలంలోని పగిడేరు గ్రామంలో ఇంటిపై కప్పులు లేచిపోయి ధ్వంసం అయ్యాయి. పలు



గ్రామాల్లో ధాన్యం కేంద్రాల్లో, కల్లాల్లో ఆరబోసిన ధాన్యం అకాలం వర్షం కారణంగా తడిసి ముద్దైంది. మండలంలోని పగడేరు గ్రామపంచాయతీ శాంతినగర్‌లో దామల్ల



దయాకర్ ఇళ్లు, గొల్లకొత్తూరు గ్రామంలో మోయిన్ పాషా ఇంటిపై కప్పు లేచిపోయి ధ్వంసం అయ్యాయి. అదే విధంగా సుమారు 100 ఎకరాల్లో చేతికి వచ్చిన పంట నేలపాలై రైతులు కన్నీరు మున్నీరుగా బాధపడుతున్నారు. అకాల వర్షంతో ఇళ్లు ధ్వంసమైన, పంట నష్టపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని పగిడేరు సర్పంచ్ తాటి సావిత్రి కోరారు. సంబంధిత అధికారులు గ్రామంలో పర్యటించి ఇళ్లు ధ్వంసమైన, పంట నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి వెంటనే పరిహారం అందేలా బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మణుగూరు ఏరియాలో వర్షం వల్ల బొగ్గు ఉత్పత్తికి కొంత అంతరాయం ఏర్పడింది. వర్షపు నీరు క్వారీల్లోకి చేరడంతో రోడ్లు బురదమయంగా మారడంతో యంత్రాలు కదల్లేక ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. దీంతో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలిగింది.

## సింగరేణి కార్మికుల సమస్యలపై పోరాటాలు చేస్తాం

**-ఐఎన్‌టీయూసీ మణుగూరు ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వెలగపల్లి జాన్**

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 23:*



సింగరేణి కార్మిక సమస్యలపై పోరాటాలు చేస్తామని, మణుగూరు ఏరియాలో పని చేసే కార్మికుల సమస్యల పట్ల ఏరియా అధికారులు నిర్లక్ష్య దోరణితో వ్యవహరిస్తున్నారని ఐఎన్‌టీయూసీ ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వెలగపల్లి జాన్ అన్నారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఎన్నో రకాల సమస్యలతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్యలను ఏరియా అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. ఏరియాలో జరుగుతున్న నిర్మాణ పనుల్లో నాణ్యతకు తిలోదకాలు ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. ఏరియా ఆసుపత్రిలో వైద్యుల, టెక్నిషియన్ల కొరత ఉందని ఏరియా అధికారులు ఆసుపత్రిపై దృష్టి సారించడంలేదని అన్నారు. ఏరియా ఆసుపత్రి, సివిల్ డిపార్టుమెంటు, ఏరియా స్టోర్స్‌ల్లో పని చేసే కార్మికుల సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపు ఇచ్చారు. ఏఐటీయూసీ కార్మికులకు అండగా ఉంటుందని సమస్యలపై పోరాటం చేస్తామని ఆయన తెలిపారు.

## అకాల వర్షం .. అపార నష్టం

*కరకగూడెం, ప్రభాతవార్త :*



గాలి వాన భీభత్సానికి కరకగూడెం మండలం అతలాకుతలంగా మారిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. తెలంగాణ వాతావరణ శాఖ హెచ్చరించినట్లుగానే భీభత్సకరమైన గాలి దుమారంతో భారీ వర్షం కురిసింది. ఈ గాలి భీభత్సానికి మండల కేంద్రంలో అనేక ఇండ్లు పైకప్పులు లేచిపోయి నిరాశ్రయులయ్యారు. అదేవిధంగా అనేక చోట్ల విద్యుత్ స్థంభాలు ఇరిగి పడడం, భారీ వృక్షాలు రోడ్లపై కుప్పకూలడంతో సుమారు రెండు గంటల పైబడి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. రైతులు పంటలు కళ్లెంలలో ఆరబెట్టడంతో అకస్మాత్తుగా వర్షంతో కళ్ళాల్లో పంట తడిసిపోయి అపార నష్టం వాటిల్లింది. అంధకారంలో మండల కేంద్రం ఉంది. విద్యుత్ పున:రుద్ధరణ కోసం విద్యుత్ శాఖ అధికారులు ప్రయత్నం చేస్తున్నప్పటికి అనేక చోట్ల విద్యుత్ స్థంబాలు విరిగి పడడం వలన మరింత ఆలస్యమయ్యే అవకాశ ఉందని విద్యుత్ శాఖ అధికారులు తెలియజేశారు.

## విద్యుత్ తీగలను ఎట్టిపస్థితిలో ముట్టుకోవద్దు

**-విద్యుత్ శాఖ ఏడీఈ కె.జీవన్‌కుమార్**

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 23:*

వాతావరణంలో అకస్మాత్తుగా మార్పులు వచ్చాయని గాలి దుమారాలకు కరెంటు తీగలు తెగిపడే అవకాశం ఉన్నందున ఎట్టి పరిస్థితిలో తీగలు ముట్టుకోవద్దని మణుగూరు విద్యుత్ శాఖ ఏడీఈ కె.జీవన్‌కుమార్ ఆదివారం ఒక ప్రటనలో తెలిపారు. కరెంటు వైర్లు తెగిపడటంతోపాటు పొలాల్లో , చేలకల్లోకి రైతులు నడిచి వెళ్లేటప్పుడు కరెంటు తీగలు తెగిపడిన, స్తంబాలు విరిగిన, స్తంబాల మీద పింగానీలు పగిలి కనిపించిన, సర్వీసు వైర్లు తెగిన ఎట్టి పరిస్థితిలో వాటిని ముట్టుకోవద్దు అన్నారు. ఇలా కనిపిస్తే వెంటనే మీకు తెలిసిన విద్యుత్ డిపార్టుమెంటు వారికి తెలపాలన్నారు. లేని యెడల మూగ జీవాలు, పశువులు, గొర్రెల కాపరులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. ఈ ముఖ్యమైన విషయాన్ని రైతులు, విద్యుత్ వినియోగదారులు గమనించాలని తెలిపారు.

## మండలంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే పాయం

*పినపాక ప్రభాతవార్త:*

మండల పరిధిలోని గడ్డిగూడెం గ్రామానికి చెందిన పోట్లపల్లి ఉపసర్పంచ్ కస్తూరి లింగయ్య మాతృమూర్తి సత్తెమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పినపాక నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు, ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య ఆదివారం ఉపసర్పంచ్ లింగయ్యను కలిసి పరామర్శించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాడ సానుభూతి తెలిపారు. పుచ్చకాయల శంకర్, తాళ్ళ గుట్టయ్య, గొట్టెముక్కుల స్వాతంత్రరెడ్డి, ఆచంట సాయి, ఉడుముల రవీందర్‌రెడ్డి, మద్దెల సమ్మయ్య, పడిగా నర్సింహారావు, తోలెం అర్జున్, శ్రీను, తోలెం కృష్ణ, బడె కృష్ణ, కటుకూరి శ్రీనివాసరావు, వెంకన్న, దొడ్డపనేని మధుకుమార్, రాజేంద్రప్రసాద్, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.



# క్వార్టర్స్ లేక గని కార్మికుల ఇబ్బందుల

## నిర్మించిన క్వార్టర్స్ ను ఇతరులకు కేటాయింపు..?
## గని కార్మిక కుటుంబాలపై అద్దె భారం
## క్వార్టర్స్ కేటాయింపు విషయంలో రగడ...?




భూపాలపల్లి, ఏప్రిల్23, ప్రభాతవార్త
సింగరేణి పరిశ్రమలో ప్రకృతికి విరుద్ధంగా పనిచేస్తున్న కార్మికుల కోసం నిర్మించిన క్వార్టర్స్ ను కార్మికేతరులకు కేటాయించటం పట్ల వివాదం నెలకొంది. గతంలో కార్మికేతరులకు కేటాయించగా తాజాగా నిర్మించిన రామప్ప క్వార్టర్స్ ను సైతం కార్మికులకు కాకుండా ఇతరులకు కేటాయిస్తున్నట్లు వదంతులు రావటం వివాదస్పదంగా మారింది. ఓ వైపు సింగరేణి కార్మికుల కోసం నిర్మించిన క్వార్టర్స్ ను వారికి కేటాయించకుండా ఇతరులకు కేటాయించటం వలన ఆర్థికంగా నష్టపోతున్నట్లు గని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో అద్దె ఇండ్లలో ఉండటం వలన వేలాది రూపాయలను నష్టపోతున్నామని వాపోతున్నారు. సొమ్ము ఒకరిది, సోకు ఇంకొకరిది అన్న చందంగా సింగరేణిలో కొనసాగుతుందని అంటున్నారు.

**జిల్లా ఏర్పాటుతో కార్మికుల కష్టాలు మొదలు**

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం జయశంకర్ భూపాలపల్లి జిల్లాను 2016లో ఏర్పాటు చేయగా అప్పటినుండి సింగరేణి కార్మికులకు కష్టాలు వచ్చి పడ్డాయి. సింగరేణిలో కార్మికుల సౌలభ్యం కోసం నిర్మించిన క్వార్టర్స్ , కమ్యూనిటీ హాల్స్, ఇతర భవనాలను జిల్లా కార్యాలయాల కోసం తీసుకోవటం జరిగింది. మంజూర్ నగర్ ఇల్లందు క్లబ్ హౌజ్ పక్కన గల భవనం జిల్లా కలెక్టర్ కార్యాలయం కోసం, గనుల వృత్తి శిక్షణ కేంద్రంను జిల్లా పోలీస్ కార్యాలయంకు, కమ్యూనిటీ హాల్ ను ఆర్మూడ్ రిజర్వ్ పోలీస్ విభాగంకు, బిఆర్ అంబేద్కర్ స్టేడియంతో పాటు ఇతర అతిథి గృహాలను సింగరేణి సంస్థ నుండి తీసుకోవటం జరిగింది. దీంతో పాటు జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగుల కోసం 137 క్వార్టర్స్ ను సింగరేణి నుండి తీసుకున్నారు. 2016 నుండి సింగరేణి నుండి తీసుకున్న క్వార్టర్స్ కు ప్రభుత్వం కిరాయి కింద సుమారు 2 కోట్లు చెల్లించాల్సి ఉంది. సింగరేణి నుండి తీసుకున్న క్వార్టర్స్ లో అలాట్ మెంట్ చేసిన వారు కాకుండా అదే డిపార్ట్ మెంట్ కు చెందిన కింది స్థాయి సిబ్బంది, ఉద్యోగులు నివాసం ఉంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కేటాయింపు ఒకరికి చేస్తే మరొకరు కిరాయికి ఉంటున్నట్లు సమాచారం. అంతేకాకుండా ఇంటి కిరాయి బకాయిలను సైతం సింగరేణికి చెల్లించకుండా జాప్యం చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

**అద్దె ఇండ్లలో సింగరేణి కార్మికులు**

భూపాలపల్లి ఏరియాలో 5500 మంది కార్మికులు, అధికారులు ఉండగా, అందులో 3400 మందికి మాత్రమే గృహవసతి కల్పించారు. అందులో 500 మందికి ఎటువంటి సౌకర్యాలు లేని బ్యారక్స్ లో కార్మికులు నివాసం ఉంటున్నారు. 2018లో బ్యారక్స్ లో నివాసం ఉంటున్న కార్మికులకు తగిన సౌకర్యాలు లేవని, రెండు బ్యారక్స్ కలిపి ఒక క్వార్టర్ గా మార్చాలని కార్పోరేట్ కు ప్రతిపాదనలు పంపారు. అయినప్పటికి దిక్కులేని పరిస్థితిలో అట్టి క్వార్టర్స్ లో 500 కార్మిక కుటుంబాలు మగ్గుతున్నారు. అందులో ఇప్పటికే 137 క్వార్టర్స్ ను కార్మికేతరులకు కేటాయించారు. తాజాగా రామప్ప కాలనీ పేరుతో 994 క్వార్టర్స్ నిర్మాణం చేపట్టగా ప్రభుత్వ అధికారుల కన్నుపడి కేటాయించాలని సింగరేణి అధికారులపై ఒత్తిడి చేస్తున్నట్లు తెలిసింది. గణపురం మండలంలో నిర్మిస్తున్న జ్యోతిరావుపూలేలో పనిచేస్తున్న స్టాఫ్ కు తాత్కాలికంగా కొన్ని క్వార్టర్స్ కేటాయించాలని, అదే విధంగా కొంత మంది పోలీస్, ఇతర అధికారులకు కేటాయించాలని కోరినట్లు సమాచారం ఉండటంతో సింగరేణి కుటుంబాల్లో నిరసన నెలకొంది.

**నిరసన దిశగా సింగరేణి ఉద్యోగులు**

సింగరేణి ఉద్యోగుల కోసం నిర్మించిన క్వార్టర్స్, ఇతర భవనాలను ఇప్పటికే ప్రభుత్వ శాఖలు, ఉద్యోగులకు కేటాయించగా రామప్ప కాలనీలో నూతనంగా నిర్మించిన క్వార్టర్స్ ను కేటాయించరాదని కోరుతూ ఇటీవల సింగరేణి అధికారుల సంఘం ఆధ్వర్యంలో భూపాలపల్లి ఏరియా జీఎంకు వినతి పత్రం అందజేశారు. అంతేకాకుండా బీఎంఎస్, ఐఎన్ టియుసి సంఘాలు సైతం కార్మికేతరులకు కేటాయించరాదని డిమాండ్ చేస్తుండగా, టీబీజీకేఎస్ నాయకులు మాత్రం మే 3న కార్మికులకు రామప్ప క్వార్టర్స్ కేటాయించటం జరుగుతుందని, కొన్ని కార్మిక సంఘాలు చేస్తున్న ఆరోపణలు సరికాదని ప్రకటించారు. ఈ క్రమంలో భూపాలపల్లి ఏరియాలో క్వార్టర్స్ అలాట్ మెంట్ వివాదస్పదంగా మారింది.

**ఎందుకు ప్రభుత్వ శాఖలకు కేటాయిస్తున్నారంటే**

భూపాలపల్లి ఏరియాలో నూతన గనుల ఏర్పాటు, విస్తరణ తదితర అంశాలు భూసేకరణతో ముడిపడి ఉన్నందున ఇందుకు జిల్లా ప్రభుత్వ యంత్రాంగం, అధికారులు, ఆయా శాఖలు సహకరించాల్సి ఉంది. ఈ నేపధ్యంలో వారితో సత్సంబదాలను కొనసాగించాలన్నా, భూపాలపల్లి ప్రాంతం విస్తరించాలన్నా సమన్వయం అవసరమని సింగరేణి ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు.

**త్వరలో క్వార్టర్స్ అలాట్ మెంట్ చేస్తాం....**
**బళ్లారి శ్రీనివాసరావు, భూపాలపల్లి ఏరియా జీఎం**



రామప్ప కాలనీలో నూతనంగా నిర్మించిన క్వార్టర్స్ ను సింగరేణి కార్మికులకు త్వరలో కేటాయించుటకు తగు ఏర్పాట్లు చేస్తున్నాం. సంస్థ అవసరాల ప్రకారం ప్రభుత్వ ఉన్నతాధికారుల సూచనలు, అవసరాలను సింగరేణి ఉన్నతాధికారులు గుర్తించి తగు సూచనలు చేస్తే పరిగణలోకి తీసుకుంటామని వెల్లడించారు. భూపాలపల్లి ప్రాంత అభివృద్ధిలో ప్రభుత్వ శాఖల సహకారం అవసరమని అన్నారు.

# సెల్ఫోన్ పోయిందా... ఇలా చేయండి

**వరంగల్ పోలీస్ కమీషనర్ ఏ.వి.రంగనాథ్**



ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:
సెల్ఫోన్ పోయిందా... అయితే టెన్షన్ పడకండి... వెంటనే సీఈఐఆర్ లాగిన్ అయి కొన్ని వివరాలు నమోదు చేసుకుంటే తొందర్లోనే ఫోన్ ఎక్కడుందో కనిపెట్టోచ్చని వరంగల్ పోలీస్ కమీషనర్ ప్రజలకు భరోసా కల్పిస్తూ ఆదివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుత రోజుల్లో చిన్నవాళ్ళ నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరి జీవితంలో సెల్ఫోన్ ఒక భాగమైపోయింది. ఒక్కోసారి ఫోన్ కనిపించక పోయినా... ఎక్కడైనా పోగొట్టుకున్నా ఎవరైనా దొంగిలించినా ఆ బాద వర్ణణాతీతం ఈ సమస్యను అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక వెబ్ సైట్ ను అందుబాటులోకి తీసుకొచ్చింది. అదే సీఈఐఆర్(సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) సెల్ఫోన్ పోయిన వెంటనే సీఈఐఆర్ వెబ్సైట్ లో పూర్తి వివరాలు నమోదు చేస్తే వీలైనంతన తొందరగా దొరికే అవకాశం ఎక్కువగా ఉంటుంది. పోలీస్ కమీషనర్ తెలిపారు.

# రమణీయం రామప్ప శిల్పాకళా సంపద

**సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్, ఆర్అండ్ బీ డీ.ఇ.గౌస్ మహ్మద్**
**రామప్పను సందర్శించిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా కుటుంబ సభ్యులు**

వెంకటాపూర్(రామప్ప)ప్రభాతవార్త:
ప్రపంచంలోనే అబ్బురపరిచే చారిత్రాత్మక కట్టడం రామప్పని, ఇక్కడి శిల్పకళా సంపద మనోహరమని ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్, పరకాల ఆర్ అండ్ బీ ఇ. గౌస్ మహ్మద్ అన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రామప్ప దేవాలయాన్ని సబ్ రిజిస్ట్రార్ తస్లీమా తన అన్నయ్య పరకాల ఆర్ అండ్ బీ డి.ఈ.గౌస్ మహ్మద్, కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం సందర్శించారు. ముందుగా వారిని ఆలయ సిబ్బంది సన్మానించారు. అనంతరం గైడ్ విజయ్ వారికి రామప్ప విశిష్టతను వివరించారు. అనంతరం సబ్ రిజిస్ట్రార్ తస్లీమా, డి.ఈ.గౌస్ మాట్లాడుతూ.. శిల్పకళా నైపుణ్యాన్ని భావితరాలకు అందించే రామప్ప దేవాలయ ఎంతో గొప్పదని, ప్రపంచంలో ఎక్కడలేని విధంగా దేవాలయానికి రామప్ప అని శిల్పి పేరు పెట్టడం ఈ ఆలయ విశిష్టతకు నిదర్శనమని తస్లీమా, గౌస్ అన్నారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి రామప్ప సరస్సులో బోటింగ్ చేస్తూ సరదాగా గడిపారు.



# సద్దుమణిగిన వివాదం

## గండ్ర దంపతుల చొరవతో నిలిచిన రాజీనామాల పర్వం
## ఎంఎల్ఎ నిర్ణయంకు కట్టుబడి పనిచేసేందుకు సుముఖత

భూపాలపల్లి, ఏప్రిల్23, ప్రభాతవార్త
భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి చొరవతో కౌన్సిలర్ల అవిశ్వాస తీర్మాణం, రాజీనామాల పర్వం సద్దుమణిగింది. గండ్ర దంపతులు భూపాలపల్లి మున్సిపల్ కౌన్సిలర్ లతో వేర్వేరుగా మాట్లాడి వారి సమస్యలను విన్న అనంతరం వారి సూచనల మేరకు ఎంఎల్ఎ నిర్ణయంకు కట్టుబడి పనిచేస్తామని 20 మంది కౌన్సిలర్ లు ప్రకటించటంతో వివాదం సద్దుమణిగింది. భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణి, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, ఫ్లోర్ లీడర్ గండ్ర హరీష్ రెడ్డిలు రాజీనామా చేయాలని, లేని పక్షంలో అవిశ్వాసం ఎదుర్కోంటామని పేర్కోంటూ ఇటీవల 20 మంది కౌన్సిలర్ లు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామాలు ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డికి అందజేశారు. దీంతో ఆగ్రహంకు గురైన ఎంఎల్ఎ వారి రాజీనామాలను తిరస్కరించినట్లు సమాచారం. అంతకుముందు 20 మంది బిఆర్ఎస్ కు చెందిన కౌన్సిలర్ లు వారిపై అవిశ్వాసం ప్రవేశ పెడుతున్నట్లు ప్రకటించి అట్టి లేఖను జిల్లా అదనపు కలెక్టర్ టిఎస్ దివాకరకు అందజేశారు. ఈ క్రమంలో 20 మంది కౌన్సిలర్ లు తమ రాజీనామా లేఖలను క్యాంపు కార్యాలయంలో ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డిని కలిసి అందజేయగా తిరస్కరించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ముందుగా అవిశ్వాస తీర్మాణంను వెనక్కు తీసుకున్న అనంతరం సమస్యను పరిష్కరించుటకు చర్యలు తీసుకుంటామని ఎంఎల్ఎ హామీ ఇచ్చినప్పటికి కౌన్సిలర్ లు పట్టువదలకుండా ముందుగా వారితో రాజీనామాలు చేయించిన అనంతరం చర్చలకు వస్తామని పట్టుబట్టడంతో అర్థాంతరంగా సమావేశం ముగిసింది. ప్రజలతో ఎన్నుకోబడిన తమకు మున్సిపాలిటీ పరిధిలో తగు విధంగా ప్రాధాన్యత ఇవ్వటం లేదని, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో తగిన అవకాశం కల్పించటం లేదని పలుమార్లు ఇప్పటికే భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతికి పిర్యాదు చేసి విసిగి వేసారిన కౌన్సిలర్ లు ఎట్టకేలకు అదనపు కలెక్టర్ టిఎస్ దివాకరను కలసి అవిశ్వాసం ప్రవేశపెడుతున్నట్లు లిఖిత పూర్వకంగా పిర్యాదు చేసిన విషయం తెలిసిందే. భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణి సిద్దు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబులు ఏక పక్ష నిర్ణయాలతో పాటు కౌన్సిలర్ లను విస్మరించినందున అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెట్టడం జరిగిందని వారు తెలిపారు. ఇదిలా ఉండగా భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలో 30 వార్డు కౌన్సిలర్ లు ఉండగా మెజార్టీ స్థానాలు టిఆర్ఎస్ గెలవటంతో చైర్ పర్సన్ గా సెగ్గెం వెంకటరాణిసిద్దు, వైస్ చైర్మన్ గా కొత్త హరిబాబును ఎన్నుకున్నారు. గత మూడేళ్ల నుండి మున్సిపాలిటికి సంబందించిన నిధుల విడుదల, ఆస్తిపన్ను, ఆదాయపు పన్ను, ఉద్యోగాల నియామకం వంటి అనేక విషయాల్లో కేవలం నామమాత్రంగా సమావేశాలు నిర్వహించి వారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మున్సిపాలిటి ఎన్నికల సమయంలో ఓటర్లను ఒప్పించి, మెప్పించి గెలిచిన అనంతరం కనీసం ఆయా వార్డులలో కనీస పనులను చేయలేని స్థితిలో ఉన్నామని, మున్సిపాలిటికి వచ్చే నిధులను ఏక పక్షంగా తమకు నచ్చిన కాంట్రాక్టర్లకు అప్పగిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని గతంలో ఎంఎల్ఎ దంపతుల దృష్టికి తీసుకుపోవటం జరిగిందని కౌన్సిలర్ లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఎన్నికల సమయంలో అప్పులు చేసిన తమకు కనీసం గుర్తింపు లేకపోవటం పట్ల తమ భాదను వ్యక్తం చేశారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన దళిత బందు పథకం, డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపు విషయంలో కౌన్సిలర్ల ప్రమేయం లేకుండా చైర్ పర్సన్, వైస్ చైర్మన్ తమ దగ్గరికి వారికి కేటాయించటం జరిగిందని ఆరోపించారు. అటువంటప్పుడు తాము ప్రజలకు అర్హత కలిగి పేదలైన వారికి ఎం సమాదానం చెబుతామని వారు ప్రశ్నించారు. రెండు రోజుల క్రితం మున్సిపాలిటి పరిధిలోని 544 డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్దిదారుల జాబితాను మున్సిపల్ అధికారులు నోటీస్ బోర్డుపై వేయగా అప్పటినుండి నిరసన సెగలు ప్రారంభం అయ్యాయి. చిలికి చిలికి గాలివానలా మారి ఎట్టకేలకు అవిశ్వాసం దారితీసింది. పార్టీ కార్యక్రమాలతో పాటు, మున్సిపాలిటి పరిధిలో జరిగే పలు కార్యక్రమాలకు పిలిచిన వారు ఎట్టకేలకు అర్హత కలిగిన పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించకుండా అనర్హత కలిగిన వారికి కేటాయించటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన కౌన్సిలర్ లు సోమవారం సమావేశం నిర్వహించి అవిశ్వాసంకు నిర్ణయం తీసుకున్నారు. లబ్దిదారుల జాబితా విషయంలో తమ వార్డులలో కనీసం తమను సంప్రదించకుండా ఏక పక్షంగా జాబితాను రూపొందించటం జరిగిందని ఆరోపిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు ప్రకటించారు. బిఆర్ఎస్ పార్టీలో నెలకొన్న ఈ వ్యవహారం చిలికిచిలికి గాలివానలా వ్యాపించి రాష్ట్ర రాజధానికి చేరింది. ఈ విషయం భూపాలపల్లి ఎంఎల్ఎకు తలనొప్పిగా మారింది. ఇదిలా ఉండగా భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలో 18 పిర్యాదులు అందగా మున్సిపల్ అధికారులు విచారణ చేపట్టారు.



**కౌన్సిలర్లతో సంప్రదింపులు..బుజ్జగింపులు**

పార్టీకి రాజీనామా చేసిన, అవిశ్వాసంకు డిమాండ్ చేసిన 20 మంది కౌన్సిలర్ లతో భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఒక్కొక్కరితో రహస్యంగా సమావేశం నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని ఏక పక్షంగా ఇటువంటి చర్యలకు పాల్పడవద్దని గండ్ర దంపతులు కౌన్సిలర్ లకు హితవు పలకటంతో పాటు చైర్మన్, వైస్ చైర్మన్ లతో త్వరలో సమావేశం ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించటం జరుగుతుందని, ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పటంతో వివాదం సద్దుమణిగింది. ఈనెల 25న పార్టీ జెండాఆవిష్కరణ కార్యక్రమాన్ని మున్సిపాలిటి పరిధిలో అదే విధంగా నియోజక వర్గ పార్టీ ఆత్మీయ సమ్మేళనంను విజయవంతం చేయాలని కోరు.




# ఇల్లెందులో మేదరి సంఘ ఆత్మీయ సమ్మేళనం



ఇల్లెందు, ప్రభాతవార్త : ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో ఆదివారం మేదరి (మహేంద్ర) కుల సంఘ బంధువుల ఆత్మీయ సమ్మేళనం సంఘ అధ్యక్షుడు నీలం రాజశేఖర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందరభంగా గౌరవ అధ్యక్షుడు సిలివేరు సత్యనారాయణ మాట్లాడుతూ మేదరులు ఆర్థికంగా అభ్యున్నతి అయి, రాజకీయంగా రాణించాలని, మేదరి బంధువులందరూ సాంఘీక కార్యక్రమంలో, ప్రజా చైతన్య కార్యక్రమంలో పాల్గొని మేదర్లు మేదావులని అనే విధంగా ఎదగాలని కోరారు. సంఘ అధ్యక్షుడు నీలం రాజశేఖర్ మాట్లాడుతూ మేదరి సంఘ అభివృద్ధి, మేదరుల సంక్షేమం, అభ్యున్నతి కోసం కృషి చేస్తామని, మేదరులు రాజకీయంగా రాణించాలని, ఇల్లెందులో మేదరి భవన నిర్మాణం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ సిలివేరి అనితను ఘనంగా సన్మానించారు. మేదరి పెద్దలైన సైదులు, కొత్తూరు లక్ష్మిలను కూడా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చందా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు వలిపిరెడ్డి రాజలింగం, కోశాధికారి యనమగల సైదులు, గౌరవ సలహాదారులు వాసం వెంకటేశ్వర్లు, పోతూ రాజమల్లు, శనగరపు యాదగిరి, సహాయ కార్యదర్శి శనిగరపు శ్రీనివాస్, కొంటు రవికాంత్, జిల్లా యువజన అధ్యక్షులు ఎనమగండ్ల రాజేందర్, మహిళా సభ్యులు పిల్లి రాజమ్మ, వలిరెడ్డి మనెమ్మ, కొత్తూరు లక్ష్మి, పందిలా ఉమాదేవి, యనమగండ్ల లక్ష్మి, జయమ్మ, యువకులు వినయ్, శ్రీహరి, అంజి, లిఖిత్, మహేష్, రాజు, మందీప్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాల కొరకు ముఖాముఖి



ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి ఇల్లెందు ఏరియాలో కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగి వారసుడికి ఎస్వోటూ జీఎం కార్యాలయంలో ఆదివారం ముఖాముఖి నిర్వహించారు. ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య ముఖాముఖిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లెందు ఏరియా ఎస్అండ్‌పీసీ విభాగం నుంచి కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగి వారసుడికి వారి కుటుంబ సభ్యుల, సాక్షుల సమక్షంలో ఇంటర్యూ నిర్వహించి అన్ని వివరాలు నమోదు చేశామని తెలిపారు. ఇంటర్యూ పూర్తయ్యాక వైద్య పరీక్షల కొరకు పంపించి తర్వాత నియామక ఉత్తర్వులు అందజేయడం జరుగుతుందని ఎస్వోటూ జీఎం తెలిపారు. కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సాయిస్వరూప్, సీనియర్ అసిస్టెంట్ జి.రవి పాల్గొన్నారు.

## ద్వైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

అనంగిరి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



ద్వైత సిద్ధాంతం ప్రభోధ సేవా సమితి ఇందూ జ్ఞానవేదిక కోదాడ వారిచే ద్వైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం, సాంద్ర సిందూ వేదం సారాంశ గ్రంధాలను పంచి పెట్టారు. నిర్వహించారు. ఆత్మ, పరమాత్మ, జీవాత్మ అను మూడు ఆత్మ వివరాలు తెలుసుకొనుట వలన మద్యాత్మ ఆరాధనతో ధర్మముల స్థాపన జరుగుతుందని త్రైత సిద్ధాంతం ఉద్దేశ్యాలను ప్రజలకు వివరించారు. సమాజంలో ఉన్న కులమతాలను రూపుమాపడానికి ప్రజల మధ్య ఉన్న అసమానతలను తొలగించడానికి సర్వమతాలకు దేవుడు ఒక్కడేనని, దైవభక్తిని పెంపొందించడానికి త్రైత సిద్ధాంత భగవద్గీత జ్ఞానం దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పోటు వెంకటేశ్వర్లు, ముత్తవరపు శైలజ, వంగాల మహేష్, ఉల్లి అరుణ, చల్లా నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలు - రైతులకు కష్టాలు

అనంతగిరి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



గత నాలుగు రోజులుగా ప్రకృతి వైపరీత్యాల వలన అకాల వర్షాల తో రైతులు అనేక కష్టనష్టాలను చవిచూస్తున్నారు. ఒక వైపు వరి పంట నష్టంతో మరో వైపు మామిడి తోటల్లో మామిడి కాయలు ఈదురు గాలులకు రాలి పోవడంతో రైతులు తీవ్ర స్థాయిలో నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని పలు గ్రామాల్లో రైతులు ఆవేదన వెలిబుచ్చుతున్నారు. మండల వ్యాప్తంగా పంటలు చేతికిరావడంతో అకాల వర్షాలతో ధాన్యం మొలకెత్తి నష్టం వాటిల్లినట్లు రైతులు ఆవేదన వెలిబుచ్చుతున్నారు. ప్రభుత్వం పంట నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

## బాటసారులకు భోజనం ప్యాకెట్ల పంపిణీ

కోదాడ టౌన్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

వాసవి క్లబ్ కోదాడ వారి ఆధ్వర్యంలో గరిడేపల్లి బుచ్చిరామయ్య, లక్ష్మణ్‌రావు, హనుమంతరావు, శ్రీనివాసరావుల తల్లి గరిడేపల్లి అన సూర్యమ్మ జ్ఞాపకార్థం ఆదివారం స్థానిక ఆర్టీసి బస్టాండ్ ఎదురుగా పేదలు, బాటసారులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు ఇమ్మడి సతీష్‌బాబు, కార్యదర్శి సేకు శ్రీనివాసరావు, కోశాధికారి వెంపటి ప్రసాద్, డిస్ట్రిక్ట్ ఇంచార్జి ఆఫీసర్ పబ్బా గీత, డిస్ట్రిక్ట్ ఆఫీసర్ ఒరుగంటి రమాదేవి, దోగుపర్తి హైమావతి, కొండూరు మాధవి, పైడిమర్రి సతీష్, చల్లా లక్ష్మీనర్సయ్య, దేవరశెట్టి శంకర్‌రావు, కొండ్లే రవి, దోగుపర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రంగస్థల కళాకారుడు గుంటి పిచ్చయ్యకు సన్మానం

మునగాల, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



రంగస్థల కళాకారులు డాక్టర్ గుంటి పిచ్చయ్యను ఆదివారం సామాజిక ఉద్యమకారులు వేమూరి సత్యనారాయణ ఘనంగా సన్మానించారు. ఇటీవల నాగపూర్‌లో ఎస్ఎస్ఎస్ ఆర్ట్ థియేటర్ సత్య జిత్రేయ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాటక పోటీలలో గుంటి పిచ్చయ్య మహారధి కర్ణ ఏకపాత్రాభినయానికి ప్రథమ బహుమతి గెలుపొందిన సందర్భంగా వేమూరి సత్యనారాయణ వారి నివాసంలో పిచ్చయ్యను ఘనంగా సనా న్మనించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కోదండరామస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు ముడుంబై శేషాచార్యులు, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బొమ్మ చిన్న వెంకన్న, చెరువుపల్లి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుంటలల్లో ముత్యాల గుడి నిర్మాణం



టేకులపల్లి, ప్రభాతవార్త: టేకులపల్లి మండలంలోని కుంటల్ల గ్రామ ప్రంచాయతీల్లో ముత్యాలమ్మగుడి మరమ్మత్తుల పనులు చేస్తున్నట్లు గ్రామస్తులు ఆదివారం తెలిపారు. టేకులపల్లి మండలంలో అనేక గుడి నిర్మాణ మరమ్మత్తులకు ఖమ్మం మాజి ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన వంతు ఆర్థిక సహాయం అందజేసిన విషయం ప్రజలకు తెలిసిందేనన్నారు. కుంటల గ్రామంలో కూడా ముత్యాలగుడి మరమ్మత్తులకు ఇటీవల 25వేలు అందజేశారన్నారు. గ్రామస్తులు ఇంటింటికి తమ వంతుగా వసూలు చేసి నిర్మాణం పనులు చురుకుగా చేస్తున్నట్లు తెలిపారు. ఈ మరమ్మత్తుల పనులలో గ్రామ పంచాయతీ సర్పంచ్ మోకాళ్ల రమాదేవి పోశాలు, ఉప సర్పంచ్ సురేష్, జి. చంద్రయ్య, తోలెం మల్లయ్య, గ్రామ పెద్దలు కోటయ్య, బిక్షం, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాతావరణ మార్పులతో జాగ్రత వహించాలి

టేకులపల్లి, ప్రభాతవార్త:



గాలి దుమ్ము ఆకాల వర్షాలతో వాతవరణంలో మార్పులు రావడంతో విద్యుత్ వినియోగ దారులు జాగ్రత వహించాలని ఏడీ ప్రభాకర్‌రావు అన్నారు. అదివారం ఈ సందర్భంగా మండల విద్యుత్ వినియోగ దారులకు పలు సూచనలు చేశారు. గాలి దుమ్ములతో, ఆకాల వర్షాల కురవడంతో విద్యుత్ వైర్లు తెగిపడే అవకాశం ఉండటంతో వ్యవసాయ చేలలో స్తంబాలు విరిగిన , స్థంబాల మీద ఉన్న పింగాణీలు పగిలి కనిపించిన,సర్వీస్ వైర్లు తెగిన గమనించి విద్యుత్ శాఖకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## ఎమ్మెల్యేను కలిసిన సీఐ

ఇల్లెందు, ప్రభాతవార్త :



ఇల్లెందు సీఐగా బాధ్యతలు స్వీకరించిన సీఐ కరుణాకర్ ఆదివారం ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం ఇచ్చారు. గుండాల సీఐగా ఇప్పటి వరకు విధులు నిర్వహించిన సీఐ ఇటీవల జరిగిన బదిలీల్లో ఇల్లెందు పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌వో (సీఐ)గా వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎమ్మెల్యేను కలిశారు. ఇప్పటి వరకు సీఐగా కొనసాగి బానోత్ రాజు బదిలీల్లో డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించడంతో కరుణాకర్‌కు బాధ్యతలు అప్పగించారు.

## నష్టపరిహారం చెల్లించాలి

కురవి, ఏప్రిల్23, ప్రభాతవార్త

అకాల వర్షంతో పంటనష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు నల్లపు సుధాకర్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలో బలపాల, తదితర గ్రామాల రైతుల మామిడి తోటలను సందర్శించారు. నష్టపోయిన రైతులందరికి ఎకరానికి రూ.20వేల నష్టపరిహారం అందించాలన్నారు. వ్యవసాయశాఖ అధికారులు మండలంలో పర్యటించి బాధితుల వివరాలు నమోదు చేసుకొని వారికి పంటనష్టం అందేవిధంగా కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్‌రావు, మౌలానా, అంజయ్య, బుచ్చయ్య, నష్టపోయిన రైతులు యామిని, నర్సింహారావు, ప్రభాకర్‌రావు, వెంకటేశ్వర్‌రావు, మాదవరావు, నగేష్, వీరభద్రం, శ్రీనివాసరావు, కేశవరావు ఉన్నారు.

# నకిరేకల్ మున్సిపాలిటీలో చేస్తున్న మెయిన్ రోడ్డు విస్తరణ అభివృద్ధి

## కేవలం అప్పుచేసి పప్పుకూడు తిన్నట్టుంది

### కాంగ్రెస్ పార్టీ నకిరేకల్

### నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్

*నకిరేకల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :*

నకిరేకల్ నియోజకవర్గం కేంద్రంలో మెయిన్ రోడ్డు విస్తరణ పనులు ప్రభుత్వం ఇచ్చే మున్సిపల్ నిధుల నుండి కాకుండా ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో నకిరేకల్‌కు ఏమీ అభివృద్ధి చేశావని ఓట్లు అడిగినా ప్రజలు తిరగ బడుతారని ఆందోళనతో చెప్పుకోవటానికి ఏమి లేక తెలంగాణ అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్ మెంట్ నుంచి లోను రూ. 26కోట్లు అప్పుతీసుకొని వచ్చి రోడ్లు విస్తరణ చేస్తున్నారు. ఈ అప్పు వడ్డీతో సహా మున్సిపాలిటీ ప్రజలపై పడే ప్రమాదంలో పడేశారు.. అభివృద్ధి కోసం, ప్రజా అవసరాల నిమిత్తం నకిరేకలన మున్సి పాలిటీ వ్యాపారస్తులు, ప్రజలు స్వచ్ఛందంగా



రోడ్డు 50 ఫీట్ల వెడల్పుకు కటింగ్ చేస్తున్నారు. అయిన కూడా డ్రైనేజీకి అవకాశం కనబడటం లేదని స్లాబ్‌లు కూల్చమని మానసిక వేదనకు గురి చేయడం సమంజసం కాదు. లక్షల జనాబా ఉన్న కోదాడ, సూర్యాపేటలో కూడా ఇల్లా చేస్తలేరు. మనకు బైపాస్ ఉన్నది లోకల్‌లో స్లాబ్‌ల వల్ల పైన ఎలాంటి ఇబ్బందులు లేకున్నా అభివృద్ధి పేరుతో రాచిరంపాన పెట్టడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. మేము అభివృద్ధికి వ్యతిరేకం కాదు ప్రభుత్వ నిధులతో తిప్పర్తి రోడ్డు, తాటికల్ రోడ్డు, మూసి రోడ్డు, కడపర్తి రోడ్డు అవసరం మేరకు తీసుకొని ప్రజలపై భారం పడకుండా అభివృద్ధి చేయండి. కాని అప్పు తెచ్చి ప్రజలపై పన్నుల భారం వేసి మా ఇష్టం కటింగ్ చేసుకుంటాం అంటే కాంగ్రెస్ పార్టీ, ప్రజలు ఒప్పుకోరన్నారు. వీరితో పాటు మాజి సింగ్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దూలం సోమయ్య, రంగు వీరయ్య, చెనగోని రాజశేఖర్‌గౌడ్, ప్రభుకుమార్, చెరుపల్లి సైదులు, పశుపతి దైద సురేష్, నర్సింగ్ మహేష్‌గౌడ్, వంటెపాక సతీష్, వంటెపాక నక్షత్, నల్లగొండ సాయి, నల్లగొండ మహేష్, పందిరి సతీష్, వెంకటేశ్, మధు, శ్రవణ్, జానీ, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా బసవేశ్వర జయంతి

*ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:*

మహాత్మా బసవేశ్వర జయంతి ఉత్సవాలను ఆదివారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ సంక్షేమ భవన్ బిసి సంక్షేమ శాఖ అధికారి కార్యాలయం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా బి.సి. సంక్షేమ శాఖ అధికారిణి పుష్పలత మహాత్మా బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహానీయులను స్మరించు కుంటూ వారి స్ఫూర్తితో ముందుకు సాగేందుకు వీలుగా తెలంగాణ ప్రభుత్వం మహానీయుల జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోందని అన్నారు. మహానీయులను స్మరించుకోవడం ద్వారా ప్రేరణ లభించి సమాజం సంస్కరించ బడుతుందనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మహానాయుల జయంతి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కుల, మత లింగ, వర్గ, వర్ణ బేదాలకు వ్యతిరేకంగా బసవేశ్వరం చేసిన కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. అందుకే ఆయనను విశ్వ గురువుగా, గొప్ప దార్శనికుడిగా, సంస్కారవాదిగా ప్రపంచం కీర్తిస్తుందని గుర్తు చేశారు. మహానీయుల



ఆలోచన విధానాలతో నేడు మనమంతా ముందుకు సాగితే సమాజం సత్వర అభివృద్ధి సాధించేందుకు, సమాజం నుండి చెడు దూరం అయ్యేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్, బలిజసంగం నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగాకు నాగరాజు, సంఘం సభ్యులు ఇమ్మడి పరమేష్, శేఖర్, ఈశ్వరయ్య, కర్ణ, వరప్రసాద్, ఆనంద్, వినయ్, కొండూరు సత్యనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరులు ఐక్యమత్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలి

*నకిరేకల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :*

జిల్లాలోని కుమ్మరులు ఐక్యమత్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలని యువత రాజకీయాలలోకి వచ్చి కుమ్మరులు రాజ కీయంగా ఎదగాలని నిమ్మనగోటి కృష్ణయ్య సమావేశంలో కోరారు. ఆదివారం జరిగిన తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో స్థానిక పిఆర్‌టియు భవన్‌లో ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కృష్ణయ్య మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వృత్తిదారులకు చేపడుతున్న శిక్షణా కేంద్రంలో శిక్షణ పొందిన వృత్తిదారులకు 80శాతం సబ్సిడీతో పరికరములు అందించాలని, జిల్లాకేంద్రంలో ట్రేడ్ సెంటర్ కొరకు 386 గజాల స్థలాన్ని కేటాయించిన శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డికి ధన్యవాదములు తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మనగోటి కృష్ణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండలు వెంకటేశం, రాష్ట్ర




ప్రచార కార్యదర్శి ఎలిజాల వెంకన్న, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు బొడ్డుపల్లి రమేష్, కోశాధికారి చిట్టిమళ్ల దశరథ, ఉపాధ్యక్షులు కంభంపాటి సతీష్, బత్తుల కృష్ణయ్య, వృత్తిదారుల విభాగం జిల్లా అధ్యక్షులు ఆమంచి శరత్, ఆమంచి వెంకటేశ్వర్లు, ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు దొమ్మాటి అంజయ్య, రవి, సహాయ కార్యదర్శి, బొడ్డుపల్లి అంజయ్య, నిమ్మనగోటి లింగయ్య, ఘనపురం శంకర్, అచ్చాలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బసవేశ్వరుని జయంతి వేడుకలు

*చిట్యాలరూరల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త*

సామాజిక ఆధ్యాత్మిక విప్లవకారుడు, సమ సమాజ స్థాపన కోసం కృషి చేసిన భారతీయ దార్శనికుడు,మహాత్మా బసవేశ్వరుని 890వ జయంతిని చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని వివిధ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా బసవేశ్వరుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.పలువురు వక్తలు మాట్లాడుతూ 12వ శతాబ్దపు గొప్ప సంఘసంస్కర్త శ్రీ మహాత్మా బసవేశ్వరుడు కుల,మత,వర్ణ బేధం లేకుండా అంతా ఒక్కటేననే భావనతో నాటి కాలంలోనే పార్లమెంటరీ ప్రజాస్వామిక పాలనకు బసవేశ్వరుడు బీజం వేశారని గుర్తు చేసుకున్నారు.బసవేశ్వరుని ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో సర్పంచి దేశబోయిన మల్లమ్మపాపయ్య,బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు అంతటి నరసింహగౌడ్, సింగిల్‌విండో డైరెక్టర్ ఏనుగు రఘుమారెడ్డి, బీజేపీ నాయకులు వెల్ది రాఘవరెడ్డి, పత్తి శివప్రసాద్, సిపిఎం పార్టీ కార్యదర్శి పంది నరేష్, వార్డుసభ్యులు ఏనుగు పద్మారెడ్డి, అంతటి రాజు, బీఆర్‌ఎస్ నాయకులు అంశల సత్యనారాయణ, గోలి గణేష్, అంశాల శ్రవణ్ కుమార్, గోలి నరేష్, ఉమ్మెత్తల శివ, వీరశైవ లింగాయత్ సభ్యులు ఉమ్మెత్తల కమలయ్య, పత్తి అంజప్ప, సుంకరి భద్రప్ప, తదితరులు పాల్గొన్నారు.






## విఓఎల సమ్మెకు తాటి సంఘీభావం



*అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:*

మండల కేంద్రం అశ్వారావుపేటలోని పాత మండల పరిషత్ కార్యాలయం వద్ద ఐకెపి విఓఎలు చేస్తున్న సమ్మె శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు ఆదివారం సందర్శించారు. విఓఎలకు మద్దతు తెలుపుతూ తాటి మాట్లాడుతూ విఓఎల న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. విఓఎలకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం రూ.26వేలు, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, జాబ్‌కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జేష్ఠ సత్యనారాయణ చౌదరి, మొగళ్ళపు చెన్నకేశవరావు, ఎంపిటిసిలు వేముల భారతి, సత్యవరపు తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## 25న బిఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశం

### ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే మెచ్చా



*అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:*

ఈనెల 25న అశ్వారావుపేట మండలంలో బిఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మండల పరిధిలోని వినాయకపురం గ్రామంలో జరిగే సమావేశానికి సంబంధించిన ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆదివారం సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. నియోజకవర్గ స్థాయిలో జరుగు ఈ సమావేశంలో నాయకులు, కార్యకర్తలు ఇబ్బందులు పడకుండా ఏర్పాట్లు ఉండాలని నాయకులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్‌ఎస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## కన్నాయిగూడెం సమస్యలు పరిష్కరించండి



*అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని కన్నాయిగూడెం గ్రామ పంచాయతీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామస్థులు అధికారులను ఓ ప్రకటనలో కోరారు. ఈ క్రమంలో వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన కన్నాయిగూడెం గ్రామ పంచాయతీలలోని గ్రామాలలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఎటువంటి అభివృద్ధి పథకాలు చేపట్టడం లేదన్నారు. ప్రధానంగా కనీస సదుపాయమైన మంచినీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని వాపోయారు. అంతే కాకుండా భూములకు పట్టాలు లేవని, వీధి లైట్లు లేవని, కరెంట్ సౌకర్యం లేదని, పేదలకు శాశ్వత గృహాలు లేవని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకుంటే జిల్లా కలెక్టర్ దృష్టికి మా సమస్యలు తీసుకువెళ్తామని గ్రామస్థులు అరుణ, మంగయ్య, బాబీ, సరిత, శ్రీదేవి, సుజాత తదితరులు కోరుతున్నారు.

# నేడు రేవంత్‌రెడ్డి చేపట్టిన నిరుద్యోగ ర్యాలీని విజయవంతం చేయండి

**రామ్మూర్తినాయక్, కట్ల రంగారావు**

వైరా, ఏప్రిల్23,(ప్రభాతవార్త):



రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ తెలంగాణవ్యాప్తంగా తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీసెస్ కమీషనర్ నందు ఇటీవల నిర్వహించిన పరీక్షలో పేపర్ లీకేజి సంబంధించి కేసును అప్పగించాలని ఈ లీకేజీకు సంబంధించిన వ్యక్తులను కఠినంగా శిక్షించి పరీక్షల్లో ఉత్తీర్ణులు పొందిన అభ్యర్థులకు న్యాయం చేయాలని వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, టిపిసిసి సభ్యులు ధరావత్ రామ్మూర్తి నాయక్, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు వైరాలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ఆదివారం ఖమ్మం పట్టణ కేంద్రంలో ఇల్లందు క్రాస్ రోడ్డు నుంచి పాత బస్టాండ్ వరకు నిర్వహించే నిరుద్యోగ నిరసన ర్యాలీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నిరుద్యోగ యువత అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసి ఇటు రాష్ట్రంలో, అటు కేంద్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని, బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించేంత వరకు కాంగ్రెస్ పార్టీ రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పనిచేస్తుందని వారు పేర్కొన్నారు. కేంద్ర మాజీ మంత్రివర్యులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యురాలు రేణుకాచౌదరి నాయకత్వంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు నిరుద్యోగ యువతను ఈ నిరసన ర్యాలీకి తరలించి విజయవంతం చేస్తానని వారు ప్రకటించారు. ఈ పత్రికా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల నాగరాజు, కట్ల సంతోష్, రేచర్ల రాముడు, వైరా మత్స్యశాఖ సొసైటీ డైరెక్టర్ గుడిమల్ల రత్తయ్య, ఐఎన్‌టిసి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ వీరబాబు, వెంపటి రంగారావు, కంభంపాటి సత్యనారాయణ, పానం భాస్కర్, పాగోలు హరీష్, రేచర్ల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్‌గా తీగల మోహన్‌రావు

వైరా, ఏప్రిల్23,(ప్రభాతవార్త):







నల్గొండ, ఖమ్మం జిల్లాల 320ఈ గవర్నర్ తీగల మోహన్‌రావు ఎండి 320 మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు వైరా లయన్స్‌క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ సభ్యులు జిల్లా నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ అత్యుత్తమ విజయాలతో, అంకితభావంతో, పట్టుదలతో, నిబద్ధత నైపుణ్యంతో నిరంతరం విజయాలు సాధించి మెంబర్‌షిప్ గ్రోత్‌లో జిల్లాను మల్టిపుల్‌లో నెంబర్‌వన్ స్థానంలో ఉంచి మల్టిపుల్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా 2023-24 సంవత్సరానికి ఎన్నికైనందుకు తీగల మోహన్‌రావును అభినందించారు. వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ టు ఎలెక్ట్ నంబూరు మధుసూదనరావు మాట్లాడుతూ మల్టిపుల్ నాలుగు జిల్లాల్లో ఫాస్ట్ ట్రాక్ అంబాసిడర్ అవార్డును ఇండియాలో నాల్గో గవర్నర్‌గా గుర్తింపు పొంది కొత్త క్లబ్‌లను అందించి మల్టిపుల్‌లో ప్రత్యేక స్థానం సంపాదించారని అన్నారు. జిల్లాకు 80 ఎంజెఎఫ్‌లు అందించి జిల్లాను మొదటిస్థానంలో ఉంచి మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని జిల్లాలో నిరంతరంగా కొనసాగిస్తూ జిల్లాను సేవా కార్యక్రమాల్లో ముందుంచి 320డి మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన తీగల మోహన్‌రావును అభినందనలు తెలియజేశారు. అభినందనలు తెలియజేసిన వారిలో వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్‌గౌడ్, సెక్రటరీ, కోశాధికారులు రాయపూడి వెంకటేష్, మిట్టపల్లి నాగేశ్వరరావు, తోటకూర శ్రీకాంత్, కిషన్‌రాయి, జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, జోన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, రీజియన్ చైర్మన్ దారా శ్రీనివాసరావు, మైక్రో క్యాబినెట్ సభ్యులు వై. బుచ్చిరామారావు, వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, మాదినేని సునీత, జిల్లా కమిటీ సభ్యులు నూకల శ్రీనివాసరావు, నూకల ప్రసాదరావు, డాక్టర్ కోటయ్య, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, గజ్జల కృష్ణమూర్తి, రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్‌రావు, క్లబ్ కోఆర్డినేటర్లు మిట్టపల్లి సత్యంబాబు, ఏలూరి వెంకటేశ్వరరావు, నాళ్ళ నాగేశ్వరరావు, ఏపూరి రాజారావు, నంబూరి శ్రీనివాసరావు, సభ్యులు కొత్తా వెంకటేశ్వరరావు, మాదినేని దుర్గాప్రసాద్, పులి కృష్ణార్జున్‌రావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, మిట్టపల్లి నాగి, సూతకాని జైపాల్, ముళ్ళపాటి సీతారాములు, కట్టా శేఖర్‌బాబు, అబ్బూరి రమేష్, కాటేపల్లి రామకృష్ణ, వుంద్రు వరలక్ష్మి, నూకల అన్నపూర్ణ, రాయపూడి రజని, గద్దె నీరజ, కొమ్మినేని భారతి, కొమ్మినేని శివప్రసాద్ పాల్గొన్నారు.

# శాంతి నిలయంలో సాయి ప్రణీత్ జన్మదిన వేడుకలు

వైరా, ఏప్రిల్23,(ప్రభాతవార్త):



మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మానసిక వికలాంగుల శరణాలయం శాంతి నిలయం నందు సిలివేరు రమేష్, సంధ్య దంపతుల కుమారుడు, సిలివేరు సాయి ప్రణీత్ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. శాంతి నిలయంలోని అనాధ దివ్యాంగా పిల్లల మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం శాంతి నిలయంలోని అనాధ పిల్లలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ సహాయ కార్యదర్శి సిలివేరు రామకృష్ణ మాట్లాడుతూ జీవితం చాలా చిన్నదని, ఉన్నంతకాలం సమాజం పట్ల బాధ్యత, సేవా గుణం, మానవత్వంతో జీవించడానికి ప్రయత్నం చేయాలని సూచించారు. అనంతరం శాంతి నిలయం నిర్వాహకురాలు సిస్టర్ ఆల్ఫో, సిస్టర్ బిజిలీ మాట్లాడుతూ నిరంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు తమ జీవితంలోని ప్రతి ముఖ్యమైన వేడుకలను శాంతి నిలయంలో జరుపుకుంటున్న మార్పు స్వచ్ఛంద సంస్థ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ సభ్యులు సిలివేరు రామకృష్ణ, సిలివేరు రమేష్, సిలివేరు సంధ్య, సిలివేరు సాయి ప్రణీత్, శాంతి నిలయం నిర్వాహకులు సిస్టర్ ఆల్ఫో, సిస్టర్ బిజిలీ, వాలంటీర్లు ప్రేమ, సంజన, శ్రుతి, మరియా, రోజిలియా తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప సంఘ సంస్కర్త బసవేశ్వరుడు

అనంతగిరి, ఏప్రిల్ 23 (ప్రభాతవార్త

12వ శతాబ్దంలో కర్ణాటక రాష్ట్రంలో అవతరించిన బసవేశ్వరుడు కుల, వర్ణ, లింగ వివక్షలు లేని సమసమాజ స్థాపనకు అపారమైన కృషి చేసిన సమతా మూర్తి అని, గొప్ప దార్శినికుడు అని ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం పరిషత్ కార్యాలయంలో మహాత్మ బసవేశ్వర మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.




## వీల్‌చైర్, కుట్టుమిషన్ వితరణ




వైరా, ఏప్రిల్23,(ప్రభాతవార్త):

వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ డాక్టర్ శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో లయన్ లగడపాటి ప్రభాకర్‌రావు, లక్ష్మీరాజ్యం కూతురు లయన్ నాగమేఘనా పుట్టినరోజు సందర్భంగా దివ్యాంగురాలికి వీల్‌చైర్ వితరణ, వైరాకి చెందిన మహిళ ఉషారాణికి కుట్టుమిషన్ అందించారు. ఈ సందర్భంగా పిడిజి డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ క్లబ్ సభ్యులు ఇలా ప్రతిఒక్కరూ పుట్టినరోజున పేదలకి సర్వీస్ చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, జెడ్‌సి లగడపాటి ప్రభాకర్‌రావు, క్లబ్ సెక్రటరీ తోటకూర శ్రీకాంత్, క్లబ్ ట్రెజరర్ గంగవరపు కిషన్, వుంద్రు వరలక్ష్మి, కె.గోపి తదితరులు పాల్గొన్నారు.

## శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగ కేంద్రంలో జన్మదిన వేడుకలు



కోదాడ టౌన్, ఏప్రిల్ 23 (ప్రభాతవార్త

వాసవి క్లబ్ కోదాడ వారి ఆధ్వర్యంలో ఆదివారం యాదా శ్రీనివాసరావు, రాణి దంపతుల కుమారుడు యాదా విజయ్‌కుమార్ జన్మదినోత్సవం సందర్భంగా స్థానిక శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగ కేంద్రంలో విద్యార్థు లకు అల్పాహారం, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యాదా శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ కుమారుడి పుట్టిన రోజును అనాధా శ్రమంలో జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్య క్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు ఇమ్మడి సతీష్‌బాబు, కార్యదర్శి సేకు శ్రీనివాసరావు, కోశాధికారి వెంపటి ప్రసాద్, డిస్ట్రిక్ట ఇంచార్జి ఆఫీసర్ పబ్బా గీత, దోగుపర్తి హైమావతి, చల్లా లక్ష్మీనర్సయ్య, రంగా కోటేశ్వరరావు, దోగుపర్తి శ్రీనివాసరావు, ముక్క సుశీల పాల్గొన్నారు.

## సమసమాజ స్థాపనకు కృషి చేసిన మహనీయుడు

కోదాడ, ఏప్రిల్ 23 (ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం సామాజిక ఆధ్యాత్మిక విప్లవకారుడు బసవేశ్వరుడు జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారు. ఎంపిపి చింత కవితరెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాటి సమాజంలో పేరుకుపోయిన వివక్షలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించి ప్రజలను చైతన్యం చేసిన మహనీయుడు అన్నారు. దళిత బహుజన, గిరిజన, మహిళల, అణగారిన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా కుల, వర్ణ, లింగ వివక్షకు వ్యతిరేకంగా పోరాడి అనుభవ మంటపం వ్యవస్థను ఏర్పాటు చేసి సబ్బండ వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించి పార్లమెంటరీ ప్రజాస్వామిక పాలనకు పునాదులు వేశారని, ఆయన జయంతిని అధికారకంగా నిర్వ హించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కాసాని వెంకటేశ్వర్లు, శెట్టి సురేష్‌నాయుడు, ఎంపిటిసి శంకరశెట్టి కోటేశ్వరరావు, బిఆర్ఎస్ నాయకులు గంటా శ్రీనివాసరావు, మహ్మద్ సలీం, హుస్సన్‌అలీ, సీనియర్ అసిసెంట్ వెంకన్న, సైదులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ నిరసన ర్యాలీను విజయవంతం చేద్దాం

## మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ నున్నా రామకృష్ణ



*పెనుబల్లి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త*

నేడు ఖమ్మంలో జరగనున్న నిరుద్యోగ నిరసన ర్యాలీను విజయవంతం చేయాలని సత్తుపల్లి నియోజకవర్గ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ నున్నా రామకృష్ణ పిలుపునిచ్చారు. కేంద్ర మాజీ మంత్రి గారపాటి రేణుక చౌదరి ఆదేశానుసారం పెనుబల్లి మండలంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు సాయంత్రం గం. 4.00లకు ఖమ్మం నగరంలో ఉన్న ఎన్టీఆర్ సర్కిల్ నుండి వయా టూ టౌన్ పోలీస్‌స్టేషన్ మీదుగా మయూరి సెంటర్ వరకు నిరుద్యోగ నిరసన ర్యాలీ చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ నిరుద్యోగ నిరసన ర్యాలీకి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి గారపాటి రేణుక చౌదరి ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం అధికారం చేపట్టి తొమ్మిది సంవత్సరాలుగా ప్రభుత్వ రంగంలో రెండు లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఆశ చూపించి, నిరుద్యోగ ఓటర్లను దండుకుని, ప్రశ్నాపత్రాలు లీకేజి చేసుకుంటూ లక్షల రూపాయలు దండుకుని ప్రభుత్వ ఉద్యోగాలు అర్హత లేని వారికి కేటాయిస్తున్న వైనం నేడు మన తెలంగాణ రాష్ట్రంలో చూస్తున్నామన్నారు. నేడు జరిగే నిరుద్యోగ నిరసన ర్యాలీలో నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని నిరుద్యోగుల సత్తా చాటాలని కోరారు. రాబోయే 2023-2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడం తథ్యం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలపై మొదటి సంతకం ఉంటుందన్నారు. ప్రైవేట్ రంగంలో కూడా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ నిరుద్యోగం అనే పదం లేకుండా ప్రతి ఒక్క నిరుద్యోగికి ఉద్యోగవకాశాలు కల్పిస్తామని వారు పేర్కొన్నారు. ఈ నిరుద్యోగ నిరసన ర్యాలీకు సత్తుపల్లి నియోజకవర్గం నుండి నిరుద్యోగ యువతీ యువకులు, ఎన్ఎస్‌యూఐ విద్యావంతులు, మేధావులు, సంఘ సంస్కర్తలు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఐఎన్‌టీయూసి, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సత్తుపల్లి వ్యవసాయ సహకార సంఘం వైస్ చైర్మన్ గాదె చెన్నకేశవరావు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మానుకోట ప్రసాద్, కిసాన్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ పుచ్చకాయల రవి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుక్కపల్లి శ్రీను, పొట్లంపల్లి వెంకటేశ్వరరావు, బాలాజీ, చారి, మామిళ్ళపల్లి సత్యనారాయణ, దార్ల సురేష్, నీలాల గోపి, వైఎస్. రావు, భాను ప్రకాష్, కట్టబోయిన మోహన్‌రావు, సాధు శివ, రాజు, వినోద్, రావూరి వెంకటేశ్వరరావు, నరుకుళ్ళ రవి, మస్తాన్ వలీ, గడకొట్టు వెంకటేశ్వరరావు, కిట్ట కృష్ణ, సవలం వెంకటేశ్వరరావు, బద్దం రాము, ఎలిగిన రాములు, తాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి హరీష్‌రావు పర్యటనను విజయవంతం చేయండి



*కల్లూరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త*

రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి హరీష్‌రావు, రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌లు సోమవారం నూతనం సామాజిక ఆసుపత్రి భవనం రూ. 2.30 కోట్లతో నిర్మాణానికి శంకుస్థాపన, ఎన్ఎస్‌పి పర్యవేక్షక ఇంజనీర్ వారి కార్యాలయ భవనం రూ. 2.9 కోట్లతో నిర్మించేందుకు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరవుతున్నట్లు రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, కల్లూరు మేజర్ పంచాయితీ సర్పంచ్ నీరజా తెలిపారు. అనంతరం ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని ఆయన తెలిపారు.

## ప్రవేశ పరీక్ష ప్రశాంతం

*కల్లూరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త*



గురుకులంలో ఐదో తరగతి ప్రవేశ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగింది. 2023-2024 సంవత్సరానికి గాను ఐదో తరగతిలో గురుకుల పాఠశాలల్లో ప్రవేశానికి గాను ఈ పరీక్షలు ఆదివారం జరిగినట్లు ప్రిన్సిపల్ శ్రీలత తెలిపార. 384 మంది విద్యార్థులకు గాను 361 మంది హాజరయ్యారని, 24 మంది గైర్హాజరైనట్లు, 20 మంది పర్యవేక్షకులు, సిబ్బంది విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసినట్లు ఆమె వివరించారు. ఈ పరీక్షలను రాష్ట్ర గురుకుల సహాయ కార్యదర్శి కె. అలివేలు ఆకస్మిక తనిఖీ చేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



*కల్లూరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త*

చెన్నూరు సొసైటి చైర్మన్ పాలెపు రామారావు, జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్ ఆదివరాం చెన్నూరు, లింగాల గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన ధాన్యంను కేంద్రాలకు తీసుకువచ్చి అధిక ధరను పొందాలని వారు పేర్కొన్నారు. ధాన్యంలో మట్టి పెల్లలు, తాలు, పొల్లు లాంటివి లేకుండా కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వ ధరను పొందాలని కోరారు. దళారులకు అమ్ముకోకుండా ప్రభుత్వానికి అమ్ముకోవాలని కోరారు. ప్రభుత్వ ధర ఏ గ్రేడ్ రూ. 2,060/-, బి గ్రేడ్ ధర రూ. 2,040/- ధరకు అమ్ముకోవాలని పేర్కొన్నారు. సొసైటి పరిధిలోని రావికంపాడు, వాచా నాయక్ తండా, రఘునాథగూడెం, చంద్రుపట్ల, ఎర్రబోయినపల్లి తదితర గ్రామాల వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని చైర్మన్ రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో సీఈఓ మురళి, సిబ్బంది దేవరపల్లి భాస్కరరావు, గంతోటి వెంకటేశ్వర్లు, మురళి తదితరులు పాల్గొన్నారు.

### కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జేసి, శిక్షణా కలెక్టర్

*కల్లూరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త*



కల్లూరు మండల పరిధిలోని పుల్లయ్య బంజర శివాలయ ప్రాంగణంలో, బత్తులపల్లి, లక్ష్మీపురం, కొర్లగూడెం గ్రామాలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను జాయింట్ కలెక్టర్ మధుసూధన్, శిక్షణ కలెక్టర్ రాధిక గుప్తా, పిడి డిఆర్‌డిఏ విద్యాచందనలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రాలలో సిబ్బంది పనితీరు, రవాణా సైకర్యం, గన్నీ సంచులు, కాంటా వేస్తున్న పనులు పరిశీలించి రైతులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా, ఆలస్యం లేకుండా మిల్లులకు తరలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ బాబ్జి ప్రసాద్, జిల్లా కొనుగోలు కేంద్రం మేనేజర్ దరగయ్య, సోములు, డిఎస్ఓ రాజేందర్, సివిల్ సప్లై డిటి సత్యనారాయణ, ఐకెపి ఏపిఎం వెంకట రామారావు, సిసి వెంకట్రావమ్మ, గ్రామ సమాఖ్యలు పాల్గొన్నారు.




## బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన

*తల్లాడ, ఏప్రిల్ 23, ప్రభాతవార్త*



మండల పరిధిలోని అన్నారుగూడెం నుండి గోపాలపేట వెళ్లే పీతురువాగు వద్ద సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సహకారంతో రూ. 7.30 లక్షలతో మంజూరైన బ్రిడ్జి నిర్మాణానికి ఆదివారం ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమ్మినేని శ్రీనివాసరావు, మారెళ్ళ దేవేందర్, నున్నా చిన్న తిరుపతయ్య, దొబ్బల బుజ్జి, సుంకర వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి పర్యటన విజయవంతం చేయండి

*తల్లాడ, ఏప్రిల్ 23, ప్రభాతవార్త*

ఖమ్మంలో టిపిసిసి అధ్యక్షుడు ఏ. రేవంత్‌రెడ్డి, మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరి ఆధ్వర్యంలో సోమవారం జరిగే నిరుద్యోగ నిరసన దీక్షను విజయవంతం చేయాలని మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ దీవెల కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్ళు పూర్తవుతున్నా నిరుద్యోగుల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించటంలో పూర్తిగా విఫలమైందని, నోటిఫికేషన్లు ఇచ్చి, పేపర్ లీకేజిలకు పాల్పడుతూ ఉద్యోగుల జీవితాలతో చెలగాట మాడుతుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు బాసటగా నిలవటం కోసం చేపట్టిన కార్యక్రమాన్ని పార్టీ కార్యకర్తలు, నాయకులు, నిరుద్యోగులు దీక్షలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## శ్రీ కోట మైసమ్మ ఆలయంలో అక్షయ తృతీయ అభిషేకం

*తల్లాడ, ఏప్రిల్ 23, ప్రభాతవార్త*



తల్లాడ శ్రీ కోట మైసమ్మ ఆలయంలో ఆదివారం అక్షయ తృతీయ అభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు లగడపాటి నెహ్రూ ప్రకటించారు.

## నేడు 30 పడకల ఆసుపత్రి పనులకు మంత్రి హరీష్‌రావు శంకుస్థాపన

*పెనుబల్లి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త*

సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అభ్యర్థన మేరకు రూ. 7.50 కోట్లతో నిర్మించ తలపెట్టిన 30 పడకల ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులకు ఆర్థిక, వైద్య, ఆరోగ్య, కుటుంబం సంక్షేమ శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు సోమవారం మధ్యాహ్నం గం. 2.00లకు శంకుస్థాపన చేస్తారని ఆయన వెంట రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎర్రోళ్ళ శ్రీనివాసరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరవుతారని ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు కోటగిరి సుధాకర్‌బాబు కోరారు.

# ఉమ్మడి గ్రామంలో చేపల పంచాయితీ

-సొసైటికి సంబంధం లేకుండా లూటిచేసిన గడ్డిగూడెం వాసులు-తరతరాలుగా కలసి చెరువులో చేపలు పోస్తున్నాం:నడివాడవాసులు

## -పోలీస్‌స్టేషన్ మెట్లెక్కిన చేపల లొల్లి

మహబూబాబాద్ రూరల్, , ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు నడివాడ గ్రామంలో గడ్డిగూడెం తండా ఉమ్మడి గ్రామపంచాయతీగా ఉండేది. రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేయగా నడివాడ గ్రామం నుండి విడిపోయి నూతన గ్రామపంచాయతీగా గడ్డిగూడెం తండా ఏర్పాటైంది. అయితే ఉమ్మడి గ్రామం అయిన నడివాడ పరిధిలో ఉన్న చెరువు గడ్డిగూడెం తండా సమీపంలో ఉంది. గతంలో ప్రభుత్వం ముదిరాజ్‌లకు చెరువులపై ప్రత్యేక హక్కులు ఉండాలని లక్ష్యంతో జీవో తీసుకరాగా దాని ప్రకారం ముదిరాజ్‌లు మత్స్యశాఖ ద్వారా సొసైటిలను ఏర్పాటు చేసుకున్నారు. అయినా గడ్డిగూడెం తండాకు చెందిన వారు వీటిని పట్టించుకోకుండా మా గ్రామ సమీపంలోనే చెరువు ఉన్నది కావున చేపలు పట్టుకునే హక్కు



మాకే ఉందని, ఉమ్మడి నడివాడ గ్రామస్థులకు, ముదిరాజ్ సంఘానికి గాని సమాచారం ఇవ్వకుండా చేపలను పట్టుకున్నారు. గతంలో ఇదే విషయంపై ముదిరాజ్‌లు, కోర్టును కూడా ఆశ్రయించారు. అయినా గత 2,3సంవత్సరాల నుండి చెరువులో ఉన్న చేపల ద్వారా లొల్లి రెండు గ్రామాల మధ్య కొనసాగుతుంది. గతంలో ఉమ్మడి గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు పాత పద్ధతి విధంగానే చేపలను పట్టుకుందామని అందులో నడివాడ రైతులకు 25శాతం వాటా, ముదిరాజ్‌లకు 30శాతం, గడ్డిగూడెం తండా వాసులకు 25శాతం, గడ్డిగూడెం గ్రామస్థులకు 25శాతం ఇలా ఎవరికి ఇబ్బంది లేకుండా ఒప్పందం చేసుకొని ఇలాగే కొనసాగుదామని చర్చించుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అందరికి సమానంగా ఉండాలని చర్చించుకోగా ఆ క్రమంలోనే ప్రభుత్వం కులవృత్తుల వారికి సొసైటిల ద్వారా చెరువులపై హక్కులు కల్పించాలని జీవో తేగా అందులో గడ్డిగూడెం తండా వాసులకు 30శాతం, నడివాడ రైతులకు 15శాతం, ముదిరాజ్ కులస్థులకు 50శాతం చెరువుపై హక్కు కల్పించడం జరిగిందని గ్రామస్థులు తెలిపారు. అయినా మళ్లీ గడ్డిగూడెంతండాకు చెందిన కొంతమంది వ్యక్తులు ఎవరికి సమాచారం ఇవ్వకుండా చెరువులోని చేపలను పట్టుకోవడం జరిగిందని నడివాడ ముదిరాజ్‌లతోపాటు గ్రామస్థులు తెలిపారు. దీంతో ఆదివారం మహబూబాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్‌కు చేపల పంచాయితీ చేరింది.

## ఏజెంట్ల పరిరక్షణకై పోరాడుతున్న ఎల్ఐసి ఏవోఐ

మహబూబాబాద్, ఏప్రిల్23, ప్రభాతవార్త

రాష్ట్రంలో 12లక్షల ఏజెంట్ల పరిరక్షణకొరకు పోరాడుతున్న ఏకైక ట్రేడ్ యూనియన్ ఎల్ఐసి ఏవోఐ అని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌వి‌ఎన్ రెడ్డి, జోనల్ ప్రధాన కార్యదర్శిలు అన్నారు. ఆదివారం స్థానిక సమావేశమందిరంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ.. ఏజెంట్లకు ప్రొఫెషనల్ ట్యాక్సీ రద్దుచేయాలని అన్నారు. ఏజెంట్ క్లబ్‌రోస్టర్ 15శాతం లాప్‌సెషన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. పాలసీదారులకు బోనస్ పెంచాలని అన్నారు. ఏజెంట్ల అభివృద్ధికి నిరంతరం పాటుపడుతుంది కేవలం ఏవోఐ మాత్రమే అని స్పష్టం చేశారు. ఏజెంట్లకు ప్రత్యేక నిధి ఏర్పాటు చేయాలని కోరారు. వచ్చేనెల 23,24వ తేదీలలో విశాఖపట్నంలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో 6వ జాతీయ మహసభలు జరుగుతాయని వీటికి ఏజెంట్లు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఎల్ఐసి ఏవోఐకి సిఐటియు పూర్తి మద్దతు ఉంటుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు తెలిపారు. ఏవోఐ ప్రతి పోరాటంలో సిఐటియు మద్దతు ఉంటుందని అన్నారు. అనంతరం ఎల్ఐసి ఏవోఐ



లోగోను ఎస్‌వి‌ఎన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు కుమార్, కోశాధికారి రామనర్సయ్య, వరంగల్ డివిజన్ అధ్యక్షుడు తాల్లూరి శ్రీనివాస్, కార్యదర్శి కమటం స్వామి, వెంకన్న, రాబోజీ, కోశాధికారి చెన్నూరి నర్సింహారావు, నాగరత్నం, అరుణ, వివిధ బ్రాంచ్‌ల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

మరిపెడ, ఏప్రిల్23, ప్రభాతవార్త

అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోని తగిన నష్టపరిహారం చెల్లించి ఆర్థికంగా ఆదుకోవాలని కాంగ్రెస్ కిసాన్‌సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని అనేపురం గ్రామంలోని అకాల వర్షాలకు నష్టపోయిన పంటలను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు భరత్‌చంద్రారెడ్డి, డోర్నకల్ నియోజ కవర్గ ఇంచార్జ్ జాటోతు రాంచంద్రునాయక్ ఆధ్వర్యంలో పంటలను పరిశీలించారు. అకాలంగా గాలివాన రావడంతో మామిడి, మొక్కజొన్న, వరి పంటలు పూర్తిగా నేలమట్టం అయ్యాయన్నారు. పంటలు సరిగా పండక రైతులు ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో ప్రకృతి వైపరిత్యాల మూలంగా రైతుల పంటలు దెబ్బతినడం బాధాకరం అన్నారు. అధికారులు తక్షణమే స్పందించి రైతులకు ఎకరాకు రూ.లక్ష నష్టపరిహారం చెల్లించాలని లేని పక్షంలో



కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పైండ్ల రఘువీరారెడ్డి, నాయకులు తోట వెంకన్న, బొట్టు రమేష్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రవినాయక్, అనిల్, సంతోష్, సంపత్, మహేష్, రామకృష్ణ, రాజేష్, నరేష్, దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపికి ముల్లంగి గుడ్‌బై

మహబూబాబాద్, ఏప్రిల్23, ప్రభాతవార్త



బిజెపి మాజీ పట్టణ అధ్యక్షుడు ముల్లంగి ప్రతాప్‌రెడ్డి ఆదివారం పార్టీ సభ్యత్వానికి, పదవికి రాజీనామ చేసినట్లు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. బిజెపి పార్టీలో కొంతమంది ఒంటెద్దుపోకడ వలన మనస్థాపంతో బయటకు వచ్చినట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న అవినీతి, అరాచకాలను ప్రశ్నిద్దామంటే ప్రొటోకాల్ నిబంధన అడ్డొస్తుందని, భావ స్వేచ్ఛ హక్కు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీకి ఎనలేని కృషిచేసిన తగిన గుర్తింపు రాలేదని, పార్టీలో నేను ఎంతో క్రమశిక్షణతో గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తుంటే తనకు కొంతమంది నాయకులు అడ్డువస్తున్నారని దాంతో చేసేదేమి లేక పార్టీ నుండి వైదొలుగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడైన రాజవర్ధన్‌రెడ్డికి కుడిభుజంగా ఉన్న ముల్లంగి ప్రతాప్‌రెడ్డి రాజీనామాతో పట్టణంలో కొంతవరకు పార్టీకి నష్టం జరిగే అవకాశం ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. నన్ను నమ్మి నాతో ఉన్న కార్యకర్తలతో చర్చించి రాజకీయ భవిష్యత్తుపై నిర్ణయం తీసుకుంటానని తెలిపారు.

## 25న బీఆర్ఎస్ నియోజకవర్గ ప్లీనరి సమావేశం

మహబూబాబాద్, ఏప్రిల్23, ప్రభాతవార్త



ఈ నెల 25న మహబూబాబాద్ పట్టణంలోని ఆర్తి గార్డెన్‌లో నియోజకవర్గస్థాయి బీఆర్ఎస్ పార్టీ ప్లీనరి సమావేశం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ తెలిపారు. ఆదివారం మాట్లాడుతూ.. అన్ని గ్రామాల్లో, పట్టణ మున్సిపల్ వార్డుల్లో పార్టీ గద్దెలకు రంగులద్ది పార్టీని బలోపేతం చేయాలన్నారు. ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ప్రజల భాగస్వామ్యంతో అత్యంత నిరాడంబరంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సంబరాలను నిర్వహించాలన్నారు. ఆరోజు నియోజకవర్గవ్యాప్తంగా పండుగ వాతావరణం ఉండేలా గులాబిమాయం చేయ్యాని సూచించారు. ప్రతి గ్రామంలో పార్టీ గద్దెలకు రంగులద్ది జెండాలను ఆవిష్కరించాలన్నారు. ఈ సమావేశానికి హాజరయ్యేవారందరు గులాబి చొక్కాలు, మహిళలు గులాబిరంగు చీరెలను ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఎండి ఫరీద్, రాష్ట్ర నాయకులు మార్నేని వెంకన్న, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వివోఏల సమ్మె పట్ల ప్రభుత్వం స్పందించాలి



మహబూబాబాద్, నెహ్రూసెంటర్, ఏప్రిల్23, ప్రభాతవార్త

ఐకెపి వివోఏలు గత ఏడు రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మె పట్ల రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని సమ్మె శిభిరాన్ని సందర్శించి ఆయన మాట్లాడుతూ.. వివోఏల సమస్యల పట్ల రాష్ట్రప్రభుత్వం చలనం లేకుండా ఉండడం సరైంది కాదని విమర్శించారు. సమ్మె మరింత ఉధృతం కాకముందే ప్రభుత్వం డిమాండ్‌లను పరిష్కరించాలని లేని యెడల సమ్మెకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, వేముల రుజన్న, యాకమ్మ, రాధిక, కృష్ణవేణి, పవన్, శోభ, అనిత, మంజుల, సుధాకర్, అక్బర్ పాల్గొన్నారు.

## అనాధాశ్రమంలో వార్తపత్రిక ఈడి జన్మదిన వేడుకలు



మహబూబాబాద్, నెహ్రూసెంటర్, ఏప్రిల్23, ప్రభాతవార్త

వార్త దినపత్రిక ఈడి గౌరవ్ గిరీష్ సంఘీ జన్మదినం సందర్భంగా ఆదివారం మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని ఆశా అనాధాశ్రమంలో వార్త రిజనల్ మేనేజర్ జె.వి. రత్నం ఆదేశాల మేరకు జిల్లా బ్యూరో మద్దినేని గుట్టయ్య, మాజీ వ్యవసాయ మార్కెట్ వైస్‌చైర్మన్ జెర్రిపోతుల వెంకన్నగౌడ్‌తో కలసి కేక్ కట్‌చేశారు. విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను తన కలం ద్వారా వెలికితీసి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన ఘనత సంఘీకే దక్కుతుందని అన్నారు. వారు ఇలాంటి జన్మదినోత్సవాలు మరెన్నో జరుపుకోవాలని, నిండునూరేండ్లు చల్లగా ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతున్ని ఆశీసులు ఉండాలని కోరుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఆకుల రమేష్, రిపోర్టర్లు సుదీర్, శ్రీనివాస్, అనాద ఆశ్రమ యజమాని, అనాద పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం దీక్షా సభను విజయవంతం చేయాలి

మహబూబాబాద్, ఏప్రిల్23, ప్రభాతవార్త



నేడు ఖమ్మం జిల్లాలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే నిరుద్యోగ నిరసన దీక్షను విజయవంతం చేయాలని టిపిసిసి ఎస్టిసెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ వెంకట్‌నాయక్, పట్టణ ఒబిసి అధ్యక్షుడు లింగాల వీరభద్రం కోరారు. ఆదివారం వారు మాట్లాడుతూ.. మచ్చలేని నాయకుడు రేవంత్‌రెడ్డిపై మునుగోడు ఎన్నికల్లో రూ. 25కోట్లు బీఆర్ఎస్ దగ్గర తీసుకున్నాడని బిజెపి ఆరోపించడం సిగ్గుచేటన్నారు. ఆ ఎన్నికకు ముందే ముగ్గురు ఎమ్మెల్యేలను కొనుగోలు చేసే ప్రయత్నం బిజెపి పార్టీ చేసిందని ఇదంతా తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానుందని ధీమా వ్యక్తం చేశారు. నేటి సభకు భారీఎత్తున కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని కోరారు.

## గాడిపల్లి కుటుంబానికి పరామర్శ

చిన్నగూడూరు, ఏప్రిల్23, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని విలేఖరి శ్రీనివాస్ మాతృమూర్తి గాడపెల్లి భద్రమ్మ(92) గత కొన్నిరోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ఆమెకు నివాళులు అర్పించి కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట రాంసింగ్, అయూబ్‌పాషా, మురళీధర్‌రెడ్డి, మంగపతి రావు, చెన్నారెడ్డి, చెన్నయ్య బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలి

మాజీ పార్లమెంట్‌సభ్యులు

వి హన్మంత్‌రావు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త :

కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని మాజీ పార్లమెంట్ సభ్యులు వి హన్మంత్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులను, రైతులను నిండా ముంచిందని విమర్శించారు. ఏనిమిది ఏండ్ల కాలంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన అభివృద్ధి శూన్యమని అన్నారు. దేశంలో రాహుల్ గాంధీ, రాష్ట్రంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సీఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క పాదయాత్రలతో ప్రజా సమస్యలపై



పోరాడుతున్నారని అన్నారు. ప్రభుత్వాలను విమర్శిస్తున్నందుకే వారిపై కొందరు నేతలు మాటలు పేలుతున్నారని ఆరోపించారు. బిజెపి కక్ష కట్టి రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేసిందని, యావత్తు దేశం రాహుల్‌గాంధీ నాయకత్వం కోరుకుటుందని అన్నారు. బిజేపీ అధికారంలోకి వచ్చి 8 సంవత్సరాలు అయినా ఇంత వరకూ ఓబిసి రిజర్వేషన్ల గురించి మాటే ఎత్తడం లేదని తక్షణమే కులగణన చేసి జానాభా ప్రతిపాదికన రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. నేడు జిల్లా కాంగ్రెస్ అధ్యర్యంలో నిర్వహించనున్న నిరుద్యోగ నిరసన ర్యాలికి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ మంత్రి సంబాని చంద్రశేఖర్, నగర కాంగ్రెస్‌అధ్యక్షులు జావేద్, పోట్ల నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెంలో గాలి, వాన భీభత్సం

-నేలకొరిగిన కరెంటు

స్థంబాలు, భారీ వృక్షాలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలో శనివారం అర్ధరాత్రి సంబవించిన భారీ గాలులు, వర్షానికి పలు గ్రామాలలో విద్యుత్ స్థంబాలు, వృక్షాలు నేలకొరిగాయి. అలాగే పలు మిర్చి కళ్ళాల వద్ద మిర్చి పంట నీటికి మునిగింది. మండల పరిధిలోని దుమ్ముగూడెం గ్రామంలో సాధు జబరాజ్ చర్చి సమీపంలో వృక్షాలు, కరెంటు తీగలపై పడి స్థంబాలు విరిగిపోయాయి. దీంతో విద్యుత్ స్థంబాలు నేలకొరిగాయి. అర్ధరాత్రి జరిగిన సంఘటనతో రహదారిపై ప్రజలెవ్వరూ లేకపోవడం వల్ల బారీ ప్రమాదం తప్పింది.



విషయం తెలుసుకున్న దుమ్ముగూడెం విద్యుత్ శాఖ సిబ్బంది విద్యుత్ సరఫరా నిలుపుదల చేసి నేలకొరిగిన స్థంబాలను తొలగించి మరమ్మత్తులు చేపట్టిన విద్యుత్‌ను పునఃరుద్ధరించారు. అలాగే దుమ్ముగూడెం మండలంలో కురిసిన అకాల వర్షానికి పలు గ్రామాలలో మిర్చి పంట నీటమునిగింది. అలాగే కోతకు వస్తున్న ఆడ, మగ వరి సీడ్ పంట అకాల వర్షానికి తీవ్ర నష్టాన్నే కలిగించింది.

## సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ పుస్తక దినోత్సవం వేడుకలు

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :

చిరిగిన చొక్కా అయినా వేసుకో.. మంచి పుస్తకం కొనుక్కో అని పెద్దలు ఊరికే అనలేదని సహాయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిద్రు సుధాకర్ అన్నారు. ఆదివారం ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా పట్టణంలోని గ్రంథాలయంలో కేక్ కట్ చేసి పాఠకులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పుస్తకాలు చదివితేనే విజ్ఞానం సమకూరుతుందని, విజ్ఞానం అనేది సముద్రం లాంటిదని, ఎంత చదివినా కూడా మనం నేర్చుకోవాల్సింది ఇంకా ఉంటుందన్నారు. మనం నిత్య విద్యార్థుల్లా నేర్చుకుంటూనే ఉండాలన్నారు. వేసవి సెలవుల్లో సమయాన్ని వృధా చేయకుండా గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను చదువుకోవాలని సూచించారు. అదేవిధంగా గ్రంథాలయంలో అన్ని రకాల పోటీ పరీక్షలకు కావలసిన పుస్తక సామాగ్రి అందుబాటులో ఉన్నాయని, నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షల్లో ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి.కార్తికేయ, డి.కోటేష్, ప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## వీఓఏల సమ్మెకు ఎమ్మెల్యే పొదెం మద్దతు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:



భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య గత ఏడు రోజులుగా ఐకేపీ, వీఓఏలు అంబేద్కర్ సెంటర్ నందు సమ్మె చేస్తున్న స్థలానికి ఆదివారం వెళ్లి వారికి, మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఐకేపీ, వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, రూ.10లక్షల సాధారణ భీమా, ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని వాళ్ళ చేస్తున్న సమ్మె చాలా న్యాయమైనదని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి వారి న్యాయమైన డిమాండ్లు, గౌరవ వేతనం రూ.26వేలు చెల్లించి, ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు మద్దతు తెలిపిన వారిలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ళ నరేష్, ఎల్‌డిఎం ఇన్చార్జిలు మోతుకూరి ధర్మారావు, ఏనుగుల అర్జున్‌రావు, స్టేట్ సోషల్ మీడియా జనరల్ సెక్రటరీ విరపురం రామ్‌లక్ష్మణ్, సరేళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ ప్రెసిడెంట్ చింతరేళ్ల సుధీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యదారి ప్రదీప్, ఉబ్బ వేణు, కొత్త శ్రీను, మహిళా కాంగ్రెస్ నాయకులు ఒంపోలు దేవకి తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

సారపాక, ప్రభాతవార్త :



ఆదివారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి బూర్గంపహాడ్ మండలంలో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం పార్టీ బూర్గంపహాడ్ మండల కమిటీ కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. అకాలపు వర్షాలు వల్ల మిర్చి కళ్ళములో తడవటం వల్ల కాయ నలుపు వచ్చి మార్కెట్‌లో రేటు పడిపోయే పరిస్థితి ఉందని, మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, అదేవిధంగా యాసంగి వరి పంట రైతుల్ని ప్రభుత్వం గిట్టుబాటు రేటు కల్పించాలని, కల్లాలలో వరి ధాన్యం తడిసి ముద్దయిందని, రైతులు పెట్టిన పెట్టుబడి కూడా వస్తదో రాదో అని ఆందోళన చెందుతున్నారని, దళాల చేతిలో మోసపోతున్న రైతులు మూలికే నక్కపై తాటికాయ పడ్డట్టు అకాలపు వర్షాలు కురవటం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని, అందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చి రైతుల్ని, వరి పంట పండించిన రైతుల్ని ఆదుకోవాలని కోరారు.

## ఎల్‌డిఎం ఇంచార్జి నియామక పాత్రలు అందజేసిన ఎమ్మెల్యే పొదెం

భద్రాచలం ప్రభాతవార్త:



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం భద్రాచల శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరయ్య సిఫారను మేరకు ఎల్‌డీఎం(లీడర్షిప్ డెవలప్మెంట్ మిషన్) పినపాక, అశ్వారావుపేట నియోజకవర్గ కోఆర్డినేటర్‌లుగా నియమితులైన మోతుకూరి ధర్మారావు, ఏనుగుల అర్జున్‌రావులకు జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య చేతుల మీదుగా నియామక పత్రాలను అందించారు. అనంతరం ధర్మారావు, అర్జున్ రావు తమకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే పొదెం వీరయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ళ నరేష్, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి వీరాపురం లక్ష్మణ్, గరీబ్ పేట ఎంపీటీసీ కసనబోయిన భద్రం, సరేళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చింతరేల సుధీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎదారి ప్రదీప్, కొత్తగూడెం పట్టణం సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సాయి ప్రకాష్, టిడిపి నాయకులు, ఎస్‌కే.అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి చందన అలంకరణ

-వైభవోపేతంగా అహోబిలమఠం అక్షయ తృతీయ ఉత్సవం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలంలోని పావన పవిత్ర గోదావరి నది తీరంలో వెలిసిన శ్రీ అహోబిల లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో స్వామివారికి చందనం అలంకరణ ఘనంగా జరిగింది. శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారికి 32 కిలోల చందనాన్ని అలంకరించారు. అక్షయ తృతీయ మహోత్సవంలో భాగంగా ఈ అలంకరణ నిర్వహించినట్లు ఆలయ అర్చకులు శ్రీ కృష్ణ చైతన్య తెలిపారు. అక్షయ తృతీయ ఉత్సవం సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని వరాహ నరసింహస్వామి వారిని దర్శించుకోవడం వల్ల సకల సంపదలు కలుగుతాయని అర్చకులు తెలిపారు. ఈ సందర్భంగా చందనంతో అలంకరించిన స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో ఆలయం వద్దకు కదిలి వచ్చారు. ఉత్సవంలో భాగంగా సాయంత్రం హోమం, చందనం సమర్పణ కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు పాల్గొన్నారు.

